

రంజాన్ వేళలు

ఇఫ్తార్

సా॥ 06 : 34

సహర్

ఉ॥ 05 : 03

## యథేచ్ఛగా హరితహారం చెట్ల నరికివేత

- రోడ్డు వెంట చెట్లకు రక్షణ కరువు
- ప్రకృతిని ఆస్వాదించే లోపే చెట్లు నేలమట్టం
- విద్యుత్ తీగలకు అడ్డు వస్తున్నాయని నరికేస్తున్న వైనం
- పట్టింపులేని అధికార యంత్రాంగం



8లో...

నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 23, మార్చి 2024 16 పేజీలు





- తాలు, తేమ, సిసి కటింగ్ అంటూ మిల్లర్లు స్వాహా
- పట్టించుకోని అధికారులు..ఆందోళనలో రైతులు



ధాన్యం లోడ్‌లతో ట్రాక్టర్లు

# దగాపడుతున్న రైతన్న..

పండిన పంట అమ్మేందుకు అగసాట్లు

మిర్యాలగూడ, ప్రభాతవార్త : ప్రస్తుత యాసంగి సీజనల్‌లో సాగర్ ఆయకట్టు ప్రాంతంలో సాగు నీరందించకపోవడంతో రైతులు ప్రత్యామ్నాయంగా బోర్లు, బావులను ఆశ్రయించి సాగు చేసిన పంట కోతకు వచ్చే దశలో మిల్లర్లు సిండికేట్‌గా మారి ధరను రోజు రోజుకు తగ్గిస్తుండడంతో రైతులు దిక్కుతోచనిస్థితిలో కొట్టుమిట్టుడుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా ఆయా సాగు నీటి వనరుల కింద 4.16లక్షల ఎకరాల్లో సాగు చేసిన వరి పంటలో అధికశాతం సన్నరకాలు సాగు చేయడంతో వాటిని పచ్చిగా అమ్ముకొంటే ఉన్నందున వరి కోత కోసి రైతులు తమ ధ్యానాన్ని మిల్లులకు తరలించే క్రమంలో పచ్చిగింజ పేరుతో రైతును నిండా ముంచుతున్నారు.

2వ పేజీలో...





మిల్లుకు తాళం వేసిన దృశ్యం

కోదాడ రూరల్,ప్రభాతవార్త: ప్రతి ఏడాది మాదిరిగా ఈ ఏడాది కూడా వేసవిలో పిల్లలు ఇబ్బందులు పడవద్దు అనే ఉద్దేశంతో రాష్ట్ర విద్యాశాఖ ప్రభుత్వ, ప్రైవేటు అన్ని యాజమాన్యాల పాఠశాలలకు మార్చి 15 నుండి ఒంటిపూట బడులు నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసింది. కాగా ఈ ఉత్తర్వులను ప్రైవేట్ యాజమాన్యాలు బేఖాతరు చేస్తూ రెండు పూటలా పాఠశాలలు నిర్వహిస్తున్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం ఐదున్నర వరకు చిన్నారులు పాఠశాలల్లో ఉక్కకు మాడిపోతున్నారు. పాఠశాలలు ఏదేచ్ఛగా ఇష్టారాజ్యంగా నిబంధనలను పాటించకుండా రెండు పూటలా పాఠశాలలు నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు.

2వ పేజీలో...

విద్యాశాఖ ఆదేశాలు

# బేఖాతర్



- రెండు పూటలా పాఠశాలలు నిర్వహిస్తున్న ప్రైవేటు పాఠశాలలు
- మండు వేసవిలో విలవిలలాడుతున్న చిన్నారులు
- ఇష్టారాజ్యంగా ప్రైవేటు పాఠశాల వ్యవహరిస్తున్నా చోద్యం చూస్తున్న విద్యాశాఖ అధికారులు



అడ్డగోలుగా దోచుకుంటున్న మధ్య దళారీలు చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

అందుబాటులోకి రాని


# కొనుగోలు కేంద్రాలు

భువనగిరి, ప్రభాతవార్త : ఆరుగాలం చెమటోడ్చి పండించిన పంటలకు కోతలు ప్రారంభం అయ్యాయి. గత వారం రోజులుగా జిల్లాలో ఉరిమే మబ్బులను చూసి అన్నదాతలు వరి కోతలను ప్రారంభించి ధాన్యాన్ని కళ్ళాలకు చేరుస్తున్నప్పటికి అధికారులు నేటికి గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలకు స్పష్టమైన ప్రణాళికలు సిద్ధం చేయలేకపోయారు. దీనినే ఆసరాగా చేసుకున్న మధ్య దళారీ వ్యాపారులు రైతుల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని అందిన కాడికి తూకాల్లో శఠగోపం పెడుతూ నిలువునా దోచుకుంటున్నారన్న ఆరోపణలు సైతం లేకపోలేదు.

2వ పేజీలో...

# ధరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

ప్రభాతవార్త, సూర్యాపేట : కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు వృద్ధులు, దివ్యాంగ ఓటర్లు ఇంటి నుంచే లోక్‌సభ ఎన్నికల్లో ఓటు వేసే అవకాశం కల్పించారు. శాసనసభ ఎన్నికల్లో 80 సంవత్సరాలు నిండిన వృద్ధులకు మాత్రమే ఓటు వేసే అవకాశం కల్పించారు. ప్రస్తుతం జరగబోయే లోక్‌సభ ఎన్నికల్లో 85 సంవత్సరాలు నిండిన వృద్ధులు మాత్రమే ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకోవచ్చు. ఈ మేరకు నల్గొండ, సూర్యాపేట, యాదాద్రిభువనగిరి జిల్లాల్లో శుక్రవారం ధరఖాస్తుల స్వీకరణ ప్రారంభం అయ్యింది. నల్గొండ లోక్‌సభ నియోజకవర్గాల్లో 43,326 మంది వృద్ధ ఓటర్లు ఉన్నారు. దివ్యాంగ ఓటర్లు 33,839 మంది ఉండగా 85 సంవత్సరాలు పైబడిన 9,487 మంది ఉన్నారు. ఎన్నికల సంఘం విడుదల చేసిన జాబితాల్లో ఉన్న ఓటర్లు మాత్రమే ఇంటి నుంచి ఓటు హక్కు వినియోగించుకునేందుకు ధరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుంది.



- ఇంటి నుంచే వృద్ధులు ఓటు వేసే అవకాశం
- ప్రత్యేక బృందాల ఏర్పాటు

2లో...

# ధరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

ఎన్నికల సంఘం సూచించిన నిబంధనల ప్రకారం ఫారం 12డీ ద్వారా ఆర్వో, వీఆర్వో, బీఎల్‌వోల వద్ద ధరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుంది. ధరఖాస్తుల స్వీకరణ ముగిసిన అనంతరం పరిశీలించి ఇంటి వద్ద ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పిస్తారు. గ్రామాల్లో ఓటర్ల నుంచి ధరఖాస్తులు స్వీకరిస్తున్నారు. ఏప్రిల్ 22 వరకు ఈ ధరఖాస్తులను స్వీకరించనున్నారు. ఎన్నికల్లో పోలింగ్ శాతాన్ని పెంచేందుకు ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఓటర్లకు ఆయా గ్రామాల్లో బీఎల్‌వోలు విస్తృత అవగాహన కల్పిస్తున్నారు. ఇంటి వద్ద నుంచే వృద్ధులు, దివ్యాంగులు, ఓటు హక్కును వినియోగించుకునేందుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. ఒక్కొక్క నియోజవర్గానికి ఆరు బృందాలు ఏర్పాటు చేయగా ఒక్కొక్క బృందంలో ఆరుగురు సభ్యులు ఉంటారు. ముగ్గురు అధికారులు, వీడియో గ్రాఫర్, మైక్రో అబ్జర్వర్ పోలీసు సిబ్బంది ఉంటారు. ఈ బృందాలు తమకు కేటాయించిన షెడ్యూల్ ప్రకారం ఆయా సెక్టార్లలో వృద్ధ ఓటర్ల ఇంటికి వెళ్లి ఓటు వేయిస్తారు. ఇందుకు గాను ఫారం 13ఏ, అటెస్టేషన్ కోసం ఫారం 13బీ, బ్యాలెట్ పేపర్‌లో వివరాలు పూర్తి చేయాల్సి ఉంటుంది. కవర్లపైనే బ్యాలెట్ పేపర్ల క్రమ సంఖ్య రాసి కవర్‌ను సీల్ చేసి బ్యాలెట్ బాక్సుల్లో వేస్తారు. ఈ తతంగం అంతా ప్రత్యేక బృంధాలు చూసుకోవాల్సి ఉంటుంది. ఇండ్ల నుంచి వృద్ధులు పోలింగ్ కేంద్రాలకు రావాలంటే ఇతరుల సహాయం తీసుకోవాల్సి వస్తుంది. కుటుంబసభ్యులు కూడా వృద్ధ ఓటర్‌లను పోలింగ్ కేంద్రాలకు తీసుకుపోవాలంటే ఇబ్బందులు పడుతున్నారు. ఈ క్రమంలోనే గుర్తించిన ఎన్నికల సంఘం ఇంటి నుంచే ఓటు వేసే అవకాశాన్ని కల్పించింది. నల్గొండ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలో 43,326 మంది వృద్ధ, దివ్యాంగ ఓటర్లు ఉన్నట్లు సమాచారం. సూర్యాపేట నియోజకవర్గంలో 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు 1,379 మంది, కోదాడ నియోజకవర్గంలో 1,023 మంది, హుజూర్‌నగర్ నియోజకవర్గంలో 1,469 మంది, దేవరకొండ నియోజకవర్గంలో 1,379 మంది, మిర్యాలగూడ నియోజకవర్గంలో 1,068 మంది, నాగార్జునసాగర్ నియోజకవర్గంలో 1,329 మంది, నల్గొండ నియోజకవర్గంలో 1,217 మంది, ఉన్నారు. అదేవిధంగా దివ్యాంగ ఓటర్ల విషయానికి వస్తే ఈ ఏడు నియోజకవర్గాల్లో 33,839 మంది ఉన్నట్లు అధికారులు పేర్కొన్నారు. ఏది ఏమైనప్పటికి వృద్ధ, దివ్యాంగ ఓటర్‌లకు ఎన్నికల సంఘం కల్పించిన అవకాశాన్ని వినియోగించుకునేలా ఒకవైపు బీఎల్‌వోలు, మరోవైపు వివిధ రాజకీయ పక్షాల నాయకులు అవగాహన కల్పిస్తున్నారు. ఫారాలను భర్తీ చేసి బీఎల్‌వోలకు అందజేసేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇదిలా ఉండగా లోక్‌సభ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించడంతో తనిఖీలు ముమ్మరం అయ్యాయి. ఒకవైపు ఎన్నికల యంత్రాంగం, మరోవైపే పోలీసు సిబ్బంది చెక్‌పోస్టుల వద్ద తనిఖీలు చేస్తున్నారు. ముఖ్యంగా రాష్ట్ర సరిహద్దుల వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టుల వద్ద కూడా తనిఖీలు ముమ్మరం అయ్యాయి. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కూడా ఎన్నికల ప్రవర్తన నియమావళిని పకడ్బందీగా అమలు చేయాలని, తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. దీంతో తనిఖీలు మరింత ముమ్మరం చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా పోలీసు సిబ్బంది, కేంద్ర బలగాలతో కవాతులను నిర్వహిస్తున్నారు. లోక్‌సభ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేందుకు గాను ఈ కవాతులు చేపట్టారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఎన్నికల ప్రవర్తన నియమావళిని కట్టుదిట్టంగా అమలు చేసేందుకు ఎన్నికల యంత్రాంగం దృష్టి సారించింది.

# విద్యాశాఖ ఆదేశాలు బేఖాతర్

మొదటి పేజీ తరువవాయి

తల్లిదండ్రులు సైతం పిల్లలకు ఫీజులు కట్టారు అనే ఉద్దేశంతో ప్రైవేట్ పాఠశాలలు రెండు పూటలు పాఠశాలలు నిర్వహిస్తున్న నోరు మెదపడం లేదు. పిల్లలు ఒకపక్క వేసవి తీవ్రతకు ఇబ్బందులు పడుతున్న తల్లిదండ్రులు సైతం పట్టించుకోవడం లేదు. ఇంట్లో ఉంటే పిల్లలు అల్లరి చేస్తారని పాఠశాలలో తరగతి గదుల్లో బంధించి పెడితే ఏ ఇబ్బంది ఉండదని వారి ఉద్దేశంతో ఉన్నారు. కానీ మండు వేసవిలో విద్యార్థుల యొక్క ఇబ్బందులను పరిగణలోకి తీసుకునే నాధుడు లేకపోయాడు. కొన్ని పాఠశాలలు రేకుల షెడ్లలో సహితం నడుస్తున్నాయి. విద్యాహక్కు చట్టం ప్రకారం పిల్లలు ఇబ్బందులకు గురి కాకుండా స్వేచ్ఛ వాతావరణంలో చదువుకోవాల్సి ఉండగా నిర్బంధ విధానాల మధ్య విద్యార్థులు చదువులు నేర్చుకునే దుస్థితి ఏర్పడింది.

### నిబంధనలు పాటించని పాఠశాలలపై కఠిన చర్యలు

**మండల విద్యాధికారి సలీం షరీఫ్**

విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రైవేటు పాఠశాలలు ఒంటిపూట బడులు నిర్వహించాలి. కోదాడ పట్టణంలో కొన్ని పాఠశాలలు రెండు పూటలా తరగతులు నిర్వహిస్తున్నారని విషయం మా దృష్టికి వచ్చింది. వెంటనే ఆ పాఠశాలలపై చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వ నిబంధనలను పాటించాలి, లేని పక్షంలో చర్యలు తీసుకుంటాం.

# అందుబాటులోకి రాని కొనుగోలు కేంద్రాలు

మొదటి పేజీ తరువాయి

ఇదిలా ఉండగా గత వానాకాలంలో జిల్లా పరిధిలో 2018 పీఏసీఎస్, 12 ఎఫ్‌పీవోలు, 84 ఐకేపీ కొనుగోలు కేంద్రాల ద్వారా 21,6492 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశారు. ప్రస్తుతం యాసంగి సీజన్‌లో సుమారుగా 3 లక్షల ఎకరాల్లో వరిపంటను సేద్యం చేసినట్లు జిల్లా వ్యవసాయ శాఖ అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. కాగా .. భూగర్భ జలాలు పాతాళానికి పడిపోయి నోటి కాడికి వచ్చిన వరి చేనులు వీలు లేక బీటలు బారి వందలాది ఎకరాల్లో పంటలు ఎండిపోయాయి. ఎండిపోతున్న పంటలను కాపాడుకోవడానికి కర్షకులు కంటి మీద కునుకుపాటు లేకుండా వ్యవసాయ పంపు సెట్ల వద్ద జాగారాలు ఉండి పంటలను కాపాడుకున్నారు. ఇంతటి కన్నీళ్ల నడుమ కాపాడుకున్న పంటలను అమ్ముకోవడానికి రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలు లేకపోవడంతో మధ్యదళారీ వ్యాపారులు అందినకాడికి అడ్డగోలుగా దోచుకుంటున్నా జిల్లా ఉన్నతాధికారులు సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు నేటికి సిద్ధం చేయకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రైతులకు అందుబాటులో కొనుగోలు కేంద్రాలను ఏ మేరకు ఏర్పాటు చేసి అన్నమో రామచంద్ర అంటున్న అన్నదాతలకు ఎలా బాసటగా నిలుస్తారో వేచి చూడాల్సిందే.

# దగాపడుతున్న రైతన్న..

మొదటి పేజీ తరువాయి



సన్నరకాల్లో స్వల్ప వంగడాలైన మహేంద్రచిట్టు పూర్తిగా గింజపోసుకునేందుకు అవసరమైన సాగు నీరందించే బోర్లు, వ్యవసాయ బావుల్లో భూగర్భ జలాలు పూర్తిగా అడుగంటి అవసరమైన నీరందకపోవడంతో తాలుతో పాటు పచ్చగింజ కనబడుతోంది. అరుగాలం, అహోరాత్రులు శ్రమించి పండించిన పంటకు సరైన ధరలు రాక రైతులు ఆందోళన చెందుతున్నారు.ఎన్నో కష్ట నష్టాలోర్చి రైతు తాను పండించిన పంట అమ్ముకునేందుకు అష్టకష్టాలు పడుతూ హరిగోస తీస్తున్నారు.. చేతికొచ్చిన పంట అమ్మేందుకు రోజుల తరబడి మిల్లర్ల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు.. మిర్యాలగూడ ఆసియా ఖండంలోనే అత్యధిక రైస్‌మిల్లులు ఉన్న ప్రాంతంగా పేరుగాంచింది. నాగార్జునసాగర్ ఎడమకాల్వ ఆయకట్టు విపరీతంగా వరి ధాన్యం సాగు చేస్తూ భారతదేశానికి అన్నం పెట్టే అన్నపూర్ణగా విరాజిల్లుతోంది. కానీ రైతులు మాత్రం అడుగడుగునా దగాకు గురి అవుతూ కన్నీటి సాగు చేస్తున్న పరిస్థితి నెలకొంది.

**దళారులు చెప్పిందే రేటు:**

పండించిన పంట అమ్ముకునేందుకు వచ్చిన రైతులు మిల్లుల వద్ద కాచుకు కూర్చున్న దళారుల వలలో చిక్కుకోవాల్సిన పరిస్థితి నెలకొంది. రైతులు ట్రాక్టర్లలో ధాన్యం తీసుకొచ్చిన వెంటనే దళారులు శీకులతో ధాన్యాన్ని పరిశీలిస్తారు... ధాన్యంలో తేమశాతం, తాలు ఎక్కువ ఉందని ఈ ధాన్యాన్ని ఇంత రేటు పడుతుందని దళారీ





డిక్లేర్ చేస్తున్నారు. అదే రేటుకు రైతు అమ్ముకునేలా మాయమాటలతో మభ్యపెడుతున్నారని, చెప్పిన రేటు పైన ఓవందో, యాబయ్యో ఎక్కువ ఇప్పిస్తానని తాను చెప్పిన మిల్లుకు వెళ్లాలంటూ..అక్కడికక్కడే మిల్లు యాజమానితో మాట్లాడి ఫలానా నెంబర్ ట్రాక్టర్ వస్తుంది..రేటు ఇంత అంటూ ధాన్యం దించుకోవాలంటూ ఒకే చేసేస్తున్నారు. ప్రతి ట్రాక్టర్‌కు 500ల చొప్పున రైతుల నుండి వసూలు చేస్తున్నారని పలువురు రైతులు ఆరోపిస్తున్నారు. దీనికి తోడు ప్రతి ట్రాక్టర్ లోడ్ దిగుమతికి వంద రూపాయలు హమాలీ ఖర్చంటూ ముక్కుపిండి వసూలు చేస్తున్నారని రైతులు వాపోతున్నారు. ధాన్యానికి తుది రేటు నిర్ణయించిన తర్వాత బిల్లు చెల్లించే సమయంలో ట్రాక్టర్ లోడ్‌కు 30కిలోల చొప్పున తరుగు అంటూ కటింగ్ చేస్తున్నారని రైతులు పేర్కొంటున్నారు.

**మిల్లు వద్ద జోరుగా సిసి కటింగ్:**

అన్ని అష్ట కష్టాలు పడి అమ్మిన ధాన్యానికి మిల్లర్లు డబ్బులు వెంటనే ఇచ్చే పరిస్థితి లేదని, నెల రోజులు వాయిదా పెడుతున్నారని రైతులు తెలిపారు. ఒక వేళ అత్యవసరంగా డబ్బులు కావాలంటే ప్రతి వంద రూపాయలకు రెండు రూపాయల చొప్పున సిసి కటింగ్ చేసి మరుసటి రోజు డబ్బులు అందజేస్తున్నారని రైతులు ఆరోపణ వ్యక్తం చేస్తున్నారు. అవసరాలు, 30 రోజుల పాటు మిల్లు చుట్టూ తిరిగేందుకు సమయం, బండిలో పెట్రోల్ వృధా అవుతుందంటూ సిసి కటింగ్‌కు ఒప్పుకొని డబ్బులు తీసుకోవాల్సిన పరిస్థితి నెలకొందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**మంత్రి, ఎమ్మెల్యే, అధికారుల ఆదేశాలు బేఖాతర్:**

రైతులను ఇబ్బందులకు గురి చేయొద్దంటూ ఇప్పటికే పలుసార్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, ఎమ్మెల్యే బిఎల్ఆర్, అడ్మిషనల్ కలెక్టర్, సివిల్‌సప్లయ్ అధికారులు రైతులను ఇబ్బందిపెట్టొద్దు అంటూ, గిట్టుబాటు ధర కల్పించాలంటూ మిల్లర్స్‌ను ఆదేశించినప్పటికీ ఆ ఆదేశాలు అమలు కాక కొందరు మిల్లర్లు ఆదేశాలను బేఖాతరు చేస్తూ యదావిధిగా రైతులను ఇబ్బందులకు గురిచేస్తూనే ఉన్నారు.మిల్లర్లు నెల్లూరు..మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి చెప్పినట్లు కొన్ని మిల్లులు సీజ్ చేస్తేనైనా పరిస్థితి మారుతుందని రైతులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# మహిళ హత్య కేసులో నిందితుడు అరెస్ట్



మీడియాకు వివరాలను వెల్లడిస్తున్న డిఎస్‌పి జి. గిరిబాబు

దేవరకొండ, మార్చి 22, ప్రభాతవార్త: మహిళ హత్య కేసులో నిందితున్ని శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. దేవరకొండ డిఎస్‌పి జి. గిరిబాబు మీడియాకు తెలిపిన వివరాలకు ప్రకారం దేవరకొండ పట్టణంలోని స్థానిక బస్ డిపో పక్కన చెరుపల్లి అంతయ్య పాత భవనంపై డిండి మండల గోనకల్ గ్రామానికి చెందిన విభూతి శ్రీలతను ఈనెల 13న రాత్రి గుర్తు తెలియని దుండగులు పదునైన కత్తితో గొంతు కోసి హత్య చేశారు. అందిన సమాచారం నిమిత్తం 14న ఉదయం పోలీసులు ఘటనా స్థలానికి వెంటనే చేరుకొని క్లూస్ టీం సహాయంతో ఆధారాలను సేకరించారు. మృతురాలి తమ్ముడు విభూతి శ్రీనివాస్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు వేగవంతం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం సిద్ధన పాలెం గ్రామానికి చెందిన బొమ్మనబోయిన సాంబయ్య (41) పత్తి, మిరప, పొగాకు పంటలు సాగు చేస్తుంటాడు. మిరపకాయ తెంపుటకు వ్యవసాయ కూలీల కోసం దేవరకొండ ప్రాంతానికి వచ్చేవాడు. కూలీలను తీసుకెళ్ళి 3నెలల వరకు వారితో పని చేయించుకొని వారి లెక్క వారికి అప్పగించి పంపేవాడు. అలాగే ఈ సంవత్సరం కూడా కూలీల కొరకు దేవరకొండకు వచ్చాడు. ఆ క్రమంలో దేవరకొండ ఆర్టీసి బస్టాండ్ వద్ద నరసింహా అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. అతని ద్వారా 10 సంవత్సరాల క్రితం భర్తతో విడిపోయి దేవరకొండ పట్టణంలో తిరుగుతున్న మృతురాలు విభూతి శ్రీలతతో జనవరి 10న పరిచయమయ్యాడు. శ్రీలత, నరసింహా ఇద్దరు కలిసి కూలీలను సమకూరుస్తామని నిందుతుడు సాంబయ్యతో ఒప్పందం కుదుర్చుకున్నారు. పలుమార్లు నిందుతుడు సాంబయ్య దేవరకొండకు రావడంతో ముగ్గురి మధ్య పరిచయం పెరిగి దేవరకొండ పట్టణంలో 3సార్లు మద్యం కూడా కలిసి తాగేవారు. కూలీలను మాట్లాడే క్రమంలో మృతురాలు శ్రీలత నిందుతుడైన సాంబయ్య దగ్గర రూ. 25వేలు, ఒక సెల్‌ఫోన్ తీసుకున్నది. డబ్బుల విషయంలో నిందితుడు ఈనెల 13న దేవరకొండకు వచ్చి మృతురాలు శ్రీలత డబ్బులు అడగగా వారిద్దరి మధ్య గొడవ జరగడంతో ఏం చేసుకుంటావో చేసుకోపో అని శ్రీలత బెదిరించగా నిందితుడు సాంబయ్య శ్రీలతను ఎలాగైనా చంపాలనే ఉద్దేశంతో పక్కాప్లాన్ ప్రకారం మద్యం తాపించి దేవరకొండ పట్టణంలోని కత్తి కొనుగోలు చేసి ఆ కత్తితో శ్రీలత గొంతు కోసి ఆమె చనిపోయిందని నిర్ధారించుకున్న తర్వాత అక్కడి నుండి పారిపోయాడు. దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితుడు సాంబయ్యను పట్టుకొని విచారించగా శ్రీలతను హత్య చేసినట్లు నేరం అంగీకరించడంతో అరెస్ట్ చేసినట్లు డిఎస్‌పి వెల్లడించారు. కేసును చేదించిన దేవరకొండ సిఐ నరసింహులు, ఎస్ఐలు రమేష్, సైదులు, నందులాల్, సిబ్బంది బాలు నాయక్, తిరుపతి, రాజారాం, శంకర్, శ్రీధర్‌రెడ్డి, తదితరులు జిల్లా ఎస్పి చందనాదీప్తి, డిఎస్‌పి జి. గిరిబాబు అభినందించారు.

# హాలియా మున్సిపాలిటీ కాంగ్రెస్ వశం

## చైర్‌పర్సన్‌గా యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి, వైస్‌చైర్‌పర్సన్‌గా పిల్లి చంద్రకళ అంజనేయులు

హాలియా, ప్రభాతవార్త. మార్చి 22:

హాలియా మున్సిపాలిటీ చైర్మన్ పీఠాన్ని అధికార కాంగ్రెస్ పార్టీ కైవసం చేసుకుంది. చైర్‌పర్సన్‌గా యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి, వైస్‌చైర్‌పర్సన్‌గా పిల్లి చంద్రకళ అంజనేయులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. శుక్రవారం సాయంత్రం హాలియా మున్సిపాలిటీ కార్యాలయంలో జరిగిన ఎన్నికలను మిర్యాలగూడ అర్‌డీవో శ్రీనివాస్‌రావు నేతృత్వంలో నిర్వహించారు. చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నికకు అర్‌డీవో నోటిఫికేషన్ విడుదల చేయగా చైర్‌పర్సన్‌గా రెండవ వార్డు కౌన్సిలర్ యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డిని 12వ వార్డు కౌన్సిలర్ చింతల చంద్రారెడ్డి ప్రతిపాదించగా, 3వ వార్డు కౌన్సిలర్ అన్నెపాక శ్రీనివాస్‌లు బలపరిచారు. వైస్ చైర్‌పర్సన్‌గా 7వ వార్డు కౌన్సిలర్ పిల్లి చంద్రకళ అంజనేయులును 8వ వార్డు కౌన్సిలర్ ప్రసాద్‌నాయక్ ప్రతిపాదించగా 6వ వార్డు కౌన్సిలర్ గౌని సుధారాణిరాజారమేష్‌యాదవ్ బలపరిచారు. ఎన్నికల నిబంధనను అనుసరించి తగిన సమయం అనంతరం చైర్‌పర్సన్, వైస్‌చైర్‌పర్సన్‌లకు సింగిల్ నామినేషన్ వేయడంతో వీరి ఎన్నిక ఏకగ్రీవం అయినట్లు అర్‌డీవో శ్రీనివాస్‌రావు ప్రకటించారు. స్థానిక ఎమ్మెల్యే కుందూరు జైవీర్‌రెడ్డి నూతన చైర్‌పర్సన్, వైస్‌చైర్మన్‌లను అభినందించారు.

**మున్సిపాలిటీ అభివృద్ధికృషి చేస్తా:** యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డిః మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని హాలియా మున్సిపాలిటీ నూతన చైర్‌పర్సన్‌గా ఎన్నికైన యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డి తెలిపారు. మాట్లాడుతూ హాలియా మున్సిపాలిటీ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని, మున్సిపాలిటీలో పేరుకుపోయిన సమస్యలపై సహచర కౌన్సిలర్ల సహాయ సహకారాలతో అభివృద్ధిలో మున్సిపాలిటీని ముందంజలో ఉంచుతానని పేర్కొన్నారు. అనంతరం ఎన్నికైన మున్సిపాల్ చైర్‌పర్సన్ యడవల్లి అనుపమనరేందర్‌రెడ్డిని, వైస్ చైర్‌పర్సన్ పిల్లి చంద్రకళ అంజనేయులును కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్‌రెడ్డి, కర్నాటి లింగారెడ్డి, మలిగిరెడ్డి లింగారెడ్డి, కాకునూరి నారాయణగౌడ్, వైస్ ఎంపీపీ మాలే అరుణ తదితరులు వారిని అభినందించారు. కార్యక్రమంలో హాలియా మున్సిపాల్ కమీషనర్ మున్వర్ అలీ, పలువురు అధికారులు పాల్గొన్నారు.




## నందికొండ మున్సిపల్ చైర్మన్‌గా అన్నపూర్ణ

నాగార్జునసాగర్, మార్చి 22, ప్రభాతవార్త:



నాగార్జునసాగర్ నందికొండ మున్సిపల్ నూతన చైరపర్సన్‌గా 8వ వార్డు కౌన్సిలర్ తిరుమలకొండ అన్నపూర్ణ, వైస్ చైర్మన్‌గా 6వ వార్డు కౌన్సిలర్ ఆదాసు నాగరాణి విక్రమ్‌ములు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. చైర్పర్సన్, వైస్ చైర్మన్‌గా ఎన్నికైనట్లు ధృవీకరణ పత్రాన్ని శుక్రవారం ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి, మిర్యాలగూడ ఆర్డీవో శ్రీనివాస్ అందజేశారు. నందికొండ మున్సిపల్ చైర్మన్ అనూషరెడ్డి, వైస్ చైర్మన్ మంద రఘువీర్ పై ఫిబ్రవరి 15న ప్రవేశపెట్టిన అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు శుక్రవారం ఉదయం 11 గంటలకు నూతన చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక ప్రక్రియను ప్రత్యేక సమావేశం ద్వారా ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి ప్రారంభించారు. ఈసమావేశంలో 8మంది కోరం సభ్యులు ఈర్ల రామకృష్ణ మోహన్‌రావు, మంగ్తా నాయక్, రమేష్‌జి, శిరీష మోహన్ నాయక్, శ్వేతారెడ్డి సమావేశానికి హాజరయ్యారు. అనంతరం నూతన చైర్మన్, వైస్ చైర్మన్‌గా ఎన్నికైన అన్నపూర్ణ, ఆదాసు నాగరాణిని కాంగ్రెస్ జెడ్పి మాజీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, తుమ్మలపల్లి శేఖర్ రెడ్డి మరియు కాంగ్రెస్ శ్రేణులు పూలబొకేలు అందించి ఘనంగా సన్మానించడం జరిగింది.

**ప్రజాసేవాకోసం నిరంతరం శ్రమిస్తా.... నూతన చైర్మన్ అన్నపూర్ణ**

ప్రజల సేవ కోసం నిరంతరం శ్రమిస్తానని నందికొండ మున్సిపాలిటీ నూతన చైర్మన్‌గా తిరుమలకొండ అన్నపూర్ణ అన్నారు. తనపై నమ్మకంతో ప్రజలకు సేవ చేసే అవకాశం కల్పించిన మాజీ మంత్రి జానారెడ్డి, ఎమ్మెల్యే జైవీర్‌రెడ్డి, మాజీ జెడ్పి వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డితో పాటు ఇందుకు సహకరించిన వారందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఎమ్మెల్యే, ప్రజలనమ్మకాన్ని వమ్ము చేయనని, ప్రజా సంక్షేమానికి తనవంతు ఎల్లప్పుడు కృషి చేస్తానని పేర్కొన్నారు.

## 50 ఏళ్లుగా మహా శివరాత్రి వేడుకలను నిర్వహించిన 'ఉప్పల' దంపతులకు ఘన సత్కారం

చౌటుప్పల్, మార్చి 22 ప్రభాతవార్త

చౌటుప్పల్‌లో గత 50 ఏళ్ల నుంచి మహా శివరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్న ఉప్పల వెంకటయ్యగుప్తా-వెంకటమ్మ కుటుంబ సభ్యులను స్థానిక సీతారామచంద్ర స్వామి దేవాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. వారి కుమారులైన ఉప్పల కృష్ణమూర్తిగుప్తా-కరుణలు గత 50 ఏళ్ల నుంచి మహా శివరాత్రి వేడుకలను నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కౌన్సిలర్లు సందగళ్ల విజయ సతీష్‌గౌడ్, పోలోజు శ్రీధర్ బాబుల ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. అదే విధంగా ఆలయ కమిటీ చైర్మన్‌గా నియమితులైన బొబ్బిళ్ల మురళి, డైరెక్టర్లుగా గుర్రం వెంకటేశం, కాంసెట్టి చంద్రశేఖర్‌గుప్తా, పోలోజు శ్రీలత శ్రీనివాసచారి, తుర్పాటి నర్సింహా లను సైతం సత్కరించారు. ఈ కార క్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం, దాచెపల్లి ప్రకాష్, బడుగు మాణిక్యం, గోశిక స్వామి, బడుగు లక్ష్మయ్య, గుజ్జుల సురేందర్‌రెడ్డి, ముత్యాల భూపాల్‌రెడ్డి, పెద్ది సుధాకర్‌శర్మ, వీసం చంద్రారెడ్డి, డాకోజు లక్ష్మీనారాయణ, బొబ్బిళ్ల శ్రీరాములు, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఎరుకల మల్లేశం, ఊడుగు మల్లేశం, ముత్యాల హన్మంతారెడ్డి, సుర్వి నర్సింహా, బొడిగె బాలకృష్ణ, చింతల తిరుమల్ రెడ్డిద, చింతకింది అంజయ్య, పాలగుడు వెంకటేశం, గోశిక భిక్షపతి, ధనేష్, మునుకుంట్ల సత్యనారాయణ, నల్ల పర్వతాలు, రాజేందర్, నర్సింహా, కాసుల వెంకటేశం, వర్కాల రవి, బోవయ్య, ఎల్లయ్య, అశోక్, సుధాకర్, శ్రీనివాసచారి, మల్లేశం, బాలరాజు, బడుగు అంజయ్య, గుజ్జుల రవీందర్ రెడ్డి, పోలోజు భాస్కర్, గంజి వెంకటేశం, మురళి, అంజయ్య, మారయ్య, కేదార్, అన్నమోనివెంకటేశం, గార్లపాటి విజయ్ తదితరులున్నారు.



## చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

సంస్థాన్‌నారాయణపురం, మార్చి 22 ప్రభాతవార్త

చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ నారాయణపురం పద్మశాలి చేనేత కార్మిక సంఘం శుక్రవారం చేనేత జైళిశాఖ జిల్లా సహాయ సంచాలకులు ఎడి కి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం అధ్యక్షులు చెరుపల్లి లక్ష్మయ్య, ఉపాధ్యక్షులు సింగం కృష్ణ, ప్రధాన కార్యదర్శి విడం సాయి, కిషోర్, దోర్నాల కృష్ణబాబు, దోర్నాల సత్యనారాయణ తదితరులున్నారు.



## ఎంఎస్ఎన్ రసాయన పరిశ్రమపై చర్యలు తీసుకోవాలి

బీబీనగర్, మార్చి 22 ప్రభాతవార్త

బీబీనగర్ మండల కేంద్రంలోని ఎంఎస్ఎన్ రసాయన పరిశ్రమపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ నాయకులు సామల ప్రవీణ్‌రెడ్డిద కోరారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ ఎంఎస్ఎన్ రసాయన పరి శ్రమ యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా వ్యర్థ కాలుష్యాన్ని వదులుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతుందన్నారు. ఎమ్మెల్యే, అధికారులు పరిశ్రమపై తగిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## చౌటుప్పల్ బిజెపి మండల కమిటీ నూతన కార్యవర్గం

చౌటుప్పల్, మార్చి 22 ప్రభాతవార్త

చౌటుప్పల్ మండల బిజెపి నూతన పూర్తి స్థాయి కార్యవర్గంను మండల పార్టీ అధ్యక్షులు చినుకని మల్లేశం యాదవ్ ప్రకటించారు. ఉపాధ్యక్షునిగా పులిగిళ్ల శ్రీనివాసాచారి, బోయ ఇందిర, కంది దాన్‌రెడ్డి, ఏశబోయిన కృష్ణ యాదవ్, పర్నె శ్రీనురెడ్డి, ప్రధాన కార్యదర్శులు పక్కీరు శ్రీనివాస్‌రెడ్డి, లగ్గోని పాండుగౌడ్, కార్యదర్శులుగా కందగట్ల వెంకట్‌రెడ్డి, బక్కనగారి ధన్‌రాజ్, చింతల ఎల్లేశం, తాటి శ్రీను, దయ్యాల రామకృష్ణ, కోశాధికారిగా తేలుకుంట్ల శ్రీధర్‌లు ఎన్నికయ్యారు. కిసాన్‌మోర్చ అధ్యక్షునిగా మునగాల అమరేందర్‌రెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలిగా రేవెళ్లి స్వప్న సత్య నారాయణ, ప్రధాన కార్యదర్శిగా బర్మ నాగరాణి, ఓబిసి మోర్చా అధ్యక్షులుగా అల్మాసిపేట గౌతం, ఎస్టీ మోర్చ అధ్యక్షులుగా కరంటోతు భాస్కర్, యువమోర్చా అధ్యక్షులుగా పబ్బు వంశీలు ఎన్నికయ్యారు.

## బిజెపి చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ నూతన కార్యవర్గం

చౌటుప్పల్, మార్చి 22 ప్రభాతవార్త

చౌటుప్పల్ మున్సిపాలిటీ బిజెపి పూర్తి స్థాయి కార్యవర్గంను మున్సిపల్ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి శుక్రవారం ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా పోలోజు శ్రీనివాసచారి(శ్రీరామ్), గుజ్జుల శ్రీనివాస్‌రెడ్డి, గట్టు మొగులయ్య, గోశిక నీరజ, నల్ల శివప్రసాద్, ప్రధాన కార్యదర్శులుగా వనం ధనుంజయ్య, కడారి ఐలయ్య యాదవ్, కార్యదర్శులుగా పాలెం అశోక్‌గౌడ్, ఉప్పాగుల శ్రీశైలంగౌడ్, ఎల్లంకి రవి, గుర్రం శ్రీనివాస్, మైలారం మల్లేశం, గోశిక భాస్కర్, కోశాధికారిగా ఊదరి రంగయ్య, సభ్యులుగా కొండూరు దుర్గయ్య, బత్తుల రాజశేఖర్‌గౌడ్, చెన్నగోని శివప్రసాద్, తోకల సాయి, చిలివేరు శివలు ఎన్నికయ్యారు.

## మార్చి 26న నిర్వహించే పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి సమావేశంను జయప్రదం చేయండి

చౌటుప్పల్, మార్చి 22 ప్రభాతవార్త

భువనగిరి పార్లమెంట్ స్థాయి సమావేశం ఈ నెల 26న భువనగిరిలో నిర్వహించే సమావేశాన్ని విజయవంతం చేయాలని సిపిఎం పార్లమెంట్ అభ్యర్థి ఎండి.జహంగీర్ పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవన్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం తీసుకోవాల్సిన పలు అంశాలపై సమీక్షించి ముందుకు సాగడం జరుగుతుందని, సమావేశానికి సిపిఎం కేంద్ర పోలిట్‌బ్యూరో సభ్యులు బి.వి.రాఘవులు, కేంద్ర కమిటీ సభ్యులు చెరుపల్లి సీతారాములు, ఎస్.వీరయ్య, జూలకంటి రంగారెడ్డి, మల్లు లక్ష్మీ తదితరులు హాజరు కానున్నారని, ప్రతి ఒక్కరు హాజరు కావాలని కోరారు. ఈ సందర్భంగా పార్లమెంట్ అభ్యర్థిగా ప్రకటించిన సందర్భంగా ఎండి.జహంగీర్‌ను మండల కమిటీ పక్షాన సన్మానించారు. ఈ సమావేశంలో సిపిఎం సీనియర్ నాయకులు బూర్గు కృష్ణారెడ్డి, ఎండి.పాషా, గోశిక స్వామి, గంగదేవి సైదులు, అవ్వారు గోవర్ధన్, శివ, అంజయ్య, బోయ యాదయ్య తదితరులున్నారు.



# తలసేమియా రుగ్మతి నివారణ అవగాహన సదస్సు,రక్తదాన శిబిరం

అనంతగిరి ప్రభాతవార్త:
స్థానిక అనురాగ్ కళాశాలలో తలసేమియా, సికిల్ సెల్ సొసైటీ ఆధ్వర్యంలో తలసేమియా రుగ్మతి నివారణ చర్యలు మీద అవగాహన సదస్సు, తలసేమియా బాధితుల కోసం రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఇందులో ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ జాప్తి సుబ్బారావు పాల్గొని తలసేమియా వల్ల ఇబ్బందులు, బాధితులకు రక్తదాన ఆవశ్యకత గురించి వివరంగా చెప్పడం జరిగింది. రిసోర్స్ పర్సన్స్ డాక్టర్ రాజ్‌కుమార్, డాక్టర్ పవన్‌లు మాట్లాడుతూ.. తలసేమియాకు మందు లేదని, రాకుండా నివారణ చర్యలు తీసుకోవచ్చు అన్నారు. విద్యార్థులు పెళ్లికి ముందు హెచ్‌బిఏ2 పరీక్ష చేయించుకుని దాని ప్రకారం జాగ్రత్తలు తీసుకుంటే తలసేమియా నివారణ చేయవచ్చు అన్నారు. వారి యొక్క సంస్థ నందు 300 తలసేమియా బాలలకు రక్తాన్ని ఎక్కించడం, తలసేమియా వల్ల కలుగు లతోసేమియా బాలలకు రక్తాన్ని ఎక్కించడం, తలసేమియా వల్ల కలుగు బాధనుండి ఉపసమనం కొరకు మందులు ఇవ్వడం వంటి



కార్యక్రమాలు చేయడం జరుగుతుందని చెప్పారు. 100కు పైగా విద్యార్థులు రక్తదానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ సురేష్‌కుమార్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డాక్టర్ చిన్నఈశ్వరయ్య, టీపీఓ విద్యాసాగర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ విభాగంగా ప్రోగ్రాం ఆఫీసర్ వెంకటేశ్వరరావు పర్యవేక్షించారు.

## కోదాడ వార్త



# నేడు పలు గ్రామాలలో విద్యుత్ అంతరాయం

కోదాడ రూరల్,ప్రభాతవార్త:
మండల పరిధిలోని దొరకుంట ఇండస్ట్రియల్ ఏరియా, తమ్మర గ్రామాలకు శనివారం ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ రూరల్ ఏఈ ఆర్.శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ ఏరియా ఫీడర్లలో మరమత్తుల కారణంగా విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని, ఆయా గ్రామాల వినియోగదారులు విద్యుత్ అంతరాయానికి సహకరించాలని ఆయన కోరారు.

# కాంగ్రెస్ పార్టీ గెలుపు దిశగా ప్రతి కార్యకర్త సైనికుడిలా కృషిచేయాలి

అనంతగిరి ప్రభాతవార్త:



నీటిపారుదల, పౌరసరఫరాల శాఖ మంత్రి కెప్టెన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ శాసన సభ్యురాలు ఉత్తం పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు అనంతగిరి మండల పార్టీ అధ్యక్షుడు ముసుకు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో రాబోయే పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా మండల పార్టీ పార్లమెంట్ ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ.. అసెంబ్లీ ఎన్నికల్లో మంచి మెజార్టీ సాధించి నందుకు ధన్యవాదాలు తెలుపుతూ రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో అసెంబ్లీ ఎన్నికల్లో కన్నా మరింత ఎక్కువ మెజార్టీ రావాలని, ఆ దిశగా మండలం లోని అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు కృషి చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చుండూరు వెంకటేశ్వరరావు, జడ్పిటిసి ఉమా శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గునుగుల గోపాల్ రెడ్డి, గౌరవ అధ్యక్షులు కొండపల్లి వాసు, బుర్ర పుల్లారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్లు బాబు నాయక్, గుర్రం వెంకటరెడ్డి, మండల నాయకులు దేగ కొండయ్య, ముత్తినేని కోటేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ కోటేశ్వరరావు, మాజీ సింగిల్ విండో చైర్మన్ నర్సి రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నాగుల్ మీరా, అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# రేపాల లక్ష్మీనరసింహాస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు

మునగాల ప్రభాతవార్త:



రేపాల లక్ష్మీ నరసింహ ఆలయంలో పూజలు మండల పరిధిలోని రేపాల లక్ష్మీ నరసింహ స్వామి ఆలయంలో మండల అధికారులు ప్రత్యేక పూజ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీని దయల్, ఎంపీఓ భూపాల్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలి

నడిగూడెం ప్రభాతవార్త:
విద్యార్థులు ఉన్న లక్ష్యాలను ఎంచుకోని అందుకు అనుగుణంగా చదువుకొని విజయం సాధించాలని ఎంఎస్ విద్యాసంస్థల సీఈఓ సేకు శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో కెరియర్ గైడెన్స్‌పై విద్యార్థులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ముందుగా విద్యార్థులు ఉన్నత లక్ష్యలను ఎంచుకోని, ప్రణాళిక సిద్ధం చేసుకోవాలని అన్నారు. పిల్లలపై తల్లిదండ్రులు ఎలాంటి ఒత్తిడి చేయకుండా వారి అభిప్రాయాలకు అనుగణంగా సలహలు, సూచనలు ఇవ్వలన్నారు. ప్రైవేట్ రంగంలో అద్భు అవకాశాలు ఉన్నాయని, ప్రభుత్వ ఉద్యోగాల కోసం ఎదురు చూడవద్దు అన్నారు. విద్యార్థులు ఇష్టమైన కోర్సును తీసుకోని, మంచి కెరియార్



సాధించుకోవాలని అన్నారు. వివిధ శాఖల్లో ఉద్యోగాలను పొందేందుకు ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దన విజయలక్ష్మి, అధ్యాపకులు వెంకటేశ్వర్లు, రవికృష్ణ, రజిని తదితరులు పాల్గొన్నారు.

# ఇంకుడు గుంతల నిర్మాణం

నడిగూడెం, మార్చి22, ప్రభాతవార్త :



స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టారు. గ్రామాల్లో ఉపాధి పనులు ముమ్మరంగా సాగుతున్నందున ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టాలని వర్షపు నీరు నిల్వ చేయాలని అధికారులు కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సయ్యద్ఇమామ్, తహసిల్దార్ హేమమాలిని, పంచాయతీ కార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# పోలీసుల కవాతు

నడిగూడెం, మార్చి22, ప్రభాతవార్త :



లోక్‌సభ ఎన్నికల్లో భాగంగా మండలంలోని సిరిపురం, వేణుగోపాలపురం, నడిగూడెం గ్రామాల్లో శుక్రవారం స్థానిక పోలీసులు, కేంద్ర బలగాలు కవాతు నిర్వహించారు. లోక్‌సభ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలని కవాతు చేపట్టారు. ఈ సందర్భంగా వాహనాలను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సై అజయ్‌కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# స్నేహితుని కుటుంబానికి అపన్న హస్తం

చిట్యాల, మార్చి 22, ప్రభాతవార్త:



తనతో పాటు చదువుకున్న స్నేహితుని కుటుంబానికి శుక్రవారం తోటి స్నేహితులు ఆర్థిక సాయం అందజేశారు. చిట్యాల పట్టణ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2004 05 విద్యా సంవత్సరంలో పదవ తరగతి చదివిన వనిపాకల వాస్తవ్యుడు జోగు ఎల్లేష్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. మృతునికి 3ఏళ్ళ వయసు గల కూతురు, భార్య ఉంది. తనతోపాటు కలిసి చదువుకున్న తోటి స్నేహితులకు ఈ విషయం తెలియడంతో స్నేహితుని కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో రూ. 57వేలు పోగు చేసి శుక్రవారం స్నేహితుని ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను పరామర్శించి స్నేహితుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు సొగ్గల మహేష్, జిట్ట నరేష్, బీంపాక గిరిబాబు, గడ్డం గోవర్ధన్ కదారి వెంకన్న, కిషన్, ఎస్. విజయ్‌కుమార్, శ్రీశైలం, మేడి అర్జున్, బాలరాజు, వి.శేఖర్, బి. శ్రీశైలం, ఊషిరం, జి. శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలకు పక్కా భవనాలు నిర్మించాలి

**నడిగూడెం, మార్చి22, ప్రభాతవార్త :** అంగన్‌వాడీ కేంద్రాలకు పక్క భవనాలు నిర్మించాలని ఈ మేరకు ప్రభుత్వం నిధులు విడుదల చేయాలని మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు దొంతగాని శ్రీనివాస్ కోరారు. వాలివాలని సౌకర్యాల నడుమ అంగన్‌వాడీ కేంద్రాలు నిర్వహిస్తున్నారని అన్నారు. అద్దె భవనాల్లో ప్రభుత్వ పాఠశాలల్లో, ఇరుకు గదుల్లో, శిథిల భవనాల్లో కేంద్రాలు నిర్వహిస్తుండడంతో ఇబ్బందులకు గురవుతున్నారని, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు సౌకర్యాల లేమితో అవస్థలు పడుతున్నందున ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్‌వాడీ కేంద్రాలకు పక్కా భవనాలు నిర్మించేందుకు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారామచంద్రస్వామి రథోత్సవం





-పురవీదుల్లో ఊరేగిన సీతారాములు

నల్లగొండ అర్బన్, మార్చి 22, ప్రభాతవార్త:-

నల్లగొండ మండలంలోని రాముల బండ గ్రామపంచాయతీ పరిధిలోని శ్రీ సీతారామ చంద్రస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా తొమ్మిదవ రోజు శుక్రవారం శ్రీ సీతారామ చంద్రస్వామి వారి రథోత్సవం కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉదయం నుండచి మధ్యాహ్నం వరకు రాములబండ పురవీధుల్లో సీతారామలక్ష్మణులు విహరించారు. ఈ రథోత్సవ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని రథాన్ని లాగేందుకు భక్తులు పోటీ పడ్డారు. శ్రీరామ... జయయజ రామ...జానకిరామా..అంటూ శ్రీరామున్ని స్మరిస్తూ రథాన్ని ముందుకు తీసుకెళ్ళారు. మహిళలు, యువకులు, వృద్ధులు, గ్రామ ప్రజలే కాకుండా చుట్టుపక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు హాజరై రథోత్సవాన్ని తిలకించారు. పురవీథుల్లో ఈ కార్యక్రమం జరగడంతో రాములబండ గ్రామ ప్రజలు వులకించిపోయారు. చెక్కభజనలు, భజంత్రీలు మోగిస్తూ కళాకారులు నృత్యాలు చేశారు. కోదండరాముని రథోత్సవ కార్యక్రమానికి సంప్రదాయ తీతిలో వేదపండితుల ఆధన్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. బిజేపి ఎమ్మెల్సీ ఏవిఎన్ రెడ్డి, ఏ ఎస్‌పి రాములు నాయక్, కాంగ్రెస్ పార్టీ నల్లగొండ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి, నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, జడ్పిటీసి వంగూరి లక్ష్మయ్య, బిజేపి జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 200 సంవత్సరాల క్రితం ప్రాచీన శ్రీ సీతారామ చంద్రస్వామి దేవాలయంలో పూజలు నిర్వ హించడం సంతోషంగా ఉందన్నారు. ఆయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. ఆలయ అభివృద్ధి లో దోమలపల్లి వంశస్తుల కృషి గొప్పద నానరు. ఈ సందర్భంగా రాష్ట్ర రోడ్లు భవనాలు సినీ ఫోటోగ్రాఫ్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఆలయ అభివృద్ధి కోసం రూ. 5 లక్షల రూపాయలను విరాళం ప్రనకటించినట్లు కాంగ్రెస్ నాయకులు గుమ్మల మోహన్ రెడ్డి, బుర్రి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా ఆలయ అభివృద్ధి కోసం ఎమ్మెల్సీ ఏవిఎన్ రడ్డి 5 లక్షల విరాళం ప్రకటించారు. ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం రథాన్ని పురవీధుల్లో ఊరే గించారు. అంతకుముందు ఉదయం అభిషేకాలు, అర్చనలు తదితర కార్యక్రమాలు నిర్వ హిచారు. కోరిన కోర్కెలు తీర్చే సీతారామ చంద్రస్వామికి భక్తులు ముడుపులు సమర్పించు కొని మొక్కులు చెల్లించుకున్నారు. వివిధ గ్రామాల నుంచి వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ ధర్మకర్తల దోమలపల్లి విజయ్ కుమార్, దోమలపల్లి శశిధర్ రావు, దొమలపల్లి ప్రభాకర్ రావు, హరికృష్ణ, దోమలపల్లి సందీప్, దొమలపల్లి సుమన్, మాజీ సర్పంచ్ రూపని పెద్దలు జయమ్మ మరియు తదితరులు పాల్గొన్నారు.




## ప్రధాని మోడీ కాగ్రెస్ పార్టీ పట్ల కుట్రపూరితంగా వ్యవహరించడం తగదు

నల్లగొండ అర్బన్, మార్చి 22, ప్రభాతవార్త:-



కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు, జాతీయ కాంగ్రెస్ పార్టీపై కుట్రపూరితంగా వ్యవహరించడం తగదని యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి పుట్ట రాకేష్ విమర్శించారు. జాతీయ కాంగ్రెస్ అనుభంద సంఘాల అకౌంట్లని ఫ్రీజ్ చేయడాన్ని నిరసిస్తూ యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు బీవి శ్రీనివాస్ ఆదేశాల మేరకు యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా అధ్యక్షులు గౌని రాజా రమేష్ పిలుపు మేరకు యూత్ కాంగ్రెస్ ఎన్ఎస్‌యుఐ ఆద్వర్యంలో శుక్రవారం నల్లగొండ పట్టణంలోని ఎన్టీఆర్ విగ్రహం దగ్గర ధర్నా కార్యక్రమం నిర్వహించి మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నినాదాలు చేసి రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు షేక్ జహంగీర్ బాబా, నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు మరియు తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి పటిష్టతకు కార్యకర్తలు కంకణబద్ధులై పని చేయాలి

-డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి

**నల్లగొండ అర్బన్, మార్చి 22, ప్రభాతవార్త:-** బిజేపి పార్టీ పటిష్టతకు కార్యకర్తలు కంకణబద్ధులై పనిచేసి రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో బిజేపి జెండాను ఎగురవేసి విధంగా కార్యకర్తలు కృషి చేయాలని బిజేపి జిల్లా అధ్యక్షులు డాక్లర్ నాగం వర్షిత్ రెడ్డి అన్నారు. బిజేపి తిప్పర్తి మండల అధ్యక్షులుగా నియమితులైన పల్లె ప్రకాష్ శుక్రవారం మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి అన్నారు. బిజేపి తిప్పర్తి మండల అధ్యక్షులుగా నియమితుతలైనా పల్లె ప్రకాష్ శుక్రవారం మండల కేంద్రంలో జిల్లా అధ్యక్షులు నాగం వర్శిత్ రెడ్డి ఆద్వర్యంలో పదవి బాధ్యతలు స్వీకరించినారు. ఈ సందర్భంగా ప్రకాష్ మాట్లాడుతూ పన్ను మండల అధ్యక్షులుగా నియమించిన జిల్లా అధ్యక్షులు



డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డికి సహకరించిన నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పోతేపాక సాంబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి, నల్లగొండ మండల అధ్యక్షులు బొగరి అనిల్ తిప్పర్తి మండల నాయకులు పాలగోని సర్వయ్య మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఢిల్లీ సీఎం కేజ్రీవాల్ అరెస్టు అప్రజాస్వామికం

నల్లగొండ అర్బన్, మార్చి 22, ప్రభాతవార్త:-

ఢిల్లీ ముఖ్యమంత్రి ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ ని లిక్కర్ స్కామ్ అనే అవినీతి మరకను అంటిస్తూ అరెస్ట్ చేయ్యడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి యూర శ్రీను తెలిపారు. శుక్రవారం నల్లగొండలో ఆయన మాట్లాడుతూ దేశంలో మూడవ అతి పెద్ద రాజకీయ పార్టీగా అనతి కాలంలోనే ఢిల్లీ, పంజాబ్ రాష్ట్రాలలో అధికారంలోకి వచ్చి దేశవ్యాప్తంగా ఆమ్ ఆద్మీ పార్టీ విస్తరించడాన్ని జీర్ణించుకోలేని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈడీని ఉషిగొలిపి ఆమ్ ఆద్మీ పార్టీ జాతీయ నాయకత్వాన్ని అక్రమకేసులు అంట కట్టి అరెస్ట్ చేస్తున్నారన్నారు. ఢిల్లీలో పెద ప్రజల పిల్లలకు ప్రపంచలంఒనే అత్యున్నత స్థాయి విద్య విధానాలు తెచ్చి వసతులు కల్పించినందుకా, పేదప్రజలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందిస్తునందుకా ఢిల్లీ సీఎం కేజ్రీవాల్‌ను అరెస్టు చేస్తున్నారా ఈడీ, మోడీ సమాధానం చెప్పాలన్నారు. మోడీకి, ఎన్డీఏ కూటమికి అనుకూలంగా వుంటే అవినీతిపరులైన నీతి మంతులవుతారాన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీని భూస్థాపితం చేయ్యాలనుకుంటే గోడకు కొట్టిన బంతిలాగా దేశవ్యాప్తంగా విస్తరిస్తామన్నారు. తక్షణమే ఆమ్ ఆద్మీ పార్టీ అరెస్ట్ చేసిన నాయకులను విడుదల చేయ్యాలని డిమాండ్ చేస్తున్నామని, కేజ్రీవల్ అరెస్ట్ ప్రజాస్వామ్యనికి చెంపపెట్టులాంటిదని, ప్రతి ఒక్కరూ కేజ్రీవాల్ అరెస్టును ఖండించాలని కోరారు.

## ఆరోగ్యాంగా ఉండటమే నేటి సంపద

రాధా ఫౌండేషన్ చైర్మన్ వల్లూరిపల్లి రాధమ్మ

ఈదులూరులో ఉచిత మెగా వైద్య శిబిరం






**కట్టంగూర్,మార్చి 22,ప్రభాతవార్త** గ్రామాలు ఆరోగ్యపరంగా పటిష్ఠంగా ఉంటేనే ఈ దేశం కూడా బలంగా ఉంటుందని,రేపటి తరానికి మనం ఇవ్వగలిగేది సంపద కాదు.. ఆరోగ్యకరమైన జీవితం మాత్రమే అని రాధ ఫౌండేషన్ చైర్మన్ వల్లూరిపల్లి రాధమ్మ వెల్లడించారు. ఈమేరకు శుక్రవారం మండలంలోని ఈదులూరులో కామినేని హాస్పిటల్స్, నార్కెట్ పల్లి, రాధా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సంయుక్తంగా ఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు.ఈసందర్భంగా రాధమ్మ మాట్లాడుతూ గ్రామాలు ఆరోగ్యాంగా ఉంటేనే దేశం ఆరోగ్యాంగా ఉంటుంది అనేది సత్యవాక్కు.. నేడు మారుతున్న ఆహార అలవాట్లు, వాతావరణంలో మార్పుల కారణంగా నేడు ఆరోగ్యం కాపాడుకోవడమే సామాన్య ప్రజలకు పెద్ద సవాలుగా మారిందన్నారు. సామాన్య ప్రజలకు అన్నిరకాల వైద్య సేవలు అందించాలనే సద్భావనతోనే ఈదులూరులో ఈఉచిత మెగా వైద్యశిబిరాన్ని నిర్వహించినట్లు తెలిపారు.ఈ శిబిరంలో వివిధ విభాగాల నుండి సుమారుగా 40 మంది వైద్యులు పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ శిబిరంలో బిపి,ఆర్‌బిఎస్,ఈసిజి, మధుమేహం, కంటి,దంత వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందచేశారు.ఈశిబిరంలో ఎక్కువమందికి రక్తపోటు, మధుమేహం, ఈసీజీ, 2డి ఎకో తదితర పరీక్షలు చేశారు. ఈకార్యక్రమంలో కామినేని హాస్పిటల్స్ మార్కెటింగ్ గ్రూప్ హెడ్ శ్రీ.కె.సత్యనారాయణ మాట్లాడుతూ ఈఉచిత మెగా వైద్య శిబిరానికి ఇంతటి గొప్ప స్పందన రావడం చాలా సంతోషకరమని, ఈశిబిరంలో దాదాపు 800 మంది పాల్గొని ఈ ఉచిత వైద్య సేవలు సద్వినియోగపరుకున్నారన్నారు.

## వాహనాల తనిఖీల్లో ఐదు లక్షలు పట్టివేత

...ఎస్ఐ యాదయ్య

చింతపల్లి,22మార్చి,ప్రభాతవార్త:



లోక్‌సభ ఎన్నికల దృష్ట్యా వాహనాల తనిఖీల్లో భాగంగా 5లక్షల రూపాయలను సీజ్ చేసినట్లు చింతపల్లి ఎస్ఐ యాదయ్య తెలిపారు. శుక్రవారం గడియ గౌరారం ఎక్స్ రోడ్డువద్ద వాహనాలు తనిఖీ చేస్తుండగా, వెల్దండ శ్రీనివాస్‌రెడ్డి అనే వ్యక్తి ఎన్నికల నిబంధనలకు విరుద్దంగా తన మోటార్ సైకిల్‌పై 5 లక్షల నగదును తరలిస్తుండగా పట్టుకుని,సేఫ్ కస్టడీ డిటిఒ నల్లగొండకు అందజేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# దేవరకొండ నియోజకవర్గం నుండి లక్ష మెజార్టీ ఇస్తాం..





..రఘువీర్‌రెడ్డి గెలుపే లక్ష్యంగా ముందుకు సాగుతాం

...బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు

...కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం

.....ఎమ్మెల్యే బాలునాయక్

**చింతపల్లి,22మార్చి,ప్రభాతవార్త:**

నల్లగొండ కాంగ్రెస్ పార్టీ ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిని దేవరకొండ నియోజకవర్గం నుండి లక్ష భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని దేవరకొండ శాసన సభ్యులు బాలు నాయక్ అన్నారు. శుక్రవారం మాల్ పట్టణ కేంద్రంలోని వూరే యాదయ్య ఫంక్షన్‌హాల్‌లో మండల పార్టీ అధ్యక్షులు అంగిరేకుల నాగభూషణం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరిక కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు,మాజి మంత్రి కుందూరు జానారెడ్డి, నల్లగొండ పార్లమెంటు ఎంపి అభ్యర్థి కుందూరు రఘువీర్‌రెడ్డిలు హాజరయ్యారు. చింతపల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ నుండి మాల్ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ గోపిడి కృష్ణారెడ్డి నెల్వలపల్లిమాజి సర్పంచ్ గున్నారెడ్డి శ్రీనివాస్‌రెడ్డి,గడియ గౌరారం మాజి సరనపంచ్ నరేందర్‌రావు, ఎం.మల్లేపల్లి ముద్దం కృష్ణయ్య,కుర్మపల్లి పిఎసిఎస్ డైరెక్టర్ ఈరటి మల్లేశం, రైతు బంధు సమన్వయ కమిటి అధ్యక్షుడు మాస భాస్కర్‌లతో పాటు సుమారు 300మంది ఎమ్మెల్యే బాలు నాయక్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జానారెడ్డి,ఎంపి అభ్యర్థి రఘువీర్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు. వారికి పార్టీ కండువా కప్పిపార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడేతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ఖాళీ అయ్యిందని,ఆ పార్టీలో ఎంపి అభ్యర్థులే కరువయ్యారని అన్నారు. త్వరలో బిఆర్ఎస్‌పార్టీ కనుమరుగవుతుందని అన్నారు. సారు కారు ఎవరూ లేరు అని అన్నారు. ఎంపి ఎన్నికల్లో 14 సీట్లు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు.నల్లగొండ ఎంపి అభ్యర్థి మాజి మంత్రి జానారెడ్డి కుమారుడు రఘువీర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ,దేవరకొండనుండి లక్ష మెజార్టీ ఇస్తామని అన్నారు. ప్రతి కార్యకర్త ఐకమత్యంగా మెలిగి పార్టీ అభివృద్ధికి ,నాయకుల గెలుపుకు కృషి చేయాలన్నారు. దేవరకొండ నియోజకవర్గంలోని నక్కలగండి,డిండి ఎత్తిపోతల,పెండ్లిపాకల ప్రాజెక్టులను రెండు సంవత్సరాలలో పూర్తి చేసి తీరుతామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన పథకాలను అమలు చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఎవరుకూడా నిరుత్సాహ పడాల్సిన అవసరం లేదని,రాబోయే 5 సంవత్సరాలలో ప్రతి కార్యకర్తకు న్యాయం జరుగుతుందని,మరో ఐదు సంవత్సరాలు కూడా మనమే ఉండబోతున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొండూరు భవాని పవన్ కుమార్, వైస్ ఎంపిపి యాదిగౌడ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి ముచ్చర్ల యాదగిరి,దొంతం సంజీవరెడ్డి, గడ్డం పురుషోత్తంరెడ్డి, గుండ్లపల్లి నర్సిరెడ్డి, కాయితి జితేందర్‌రెడ్డి, రాటకొండ రుద్రమదేవి నరేంద్రప్రసాద్, అంగిరేకుల గోవర్ధన్,దాసరి శ్రీనివాస్‌యాదవ్, ఖలీల్‌బేగ్, ఉప్పు శ్రీశైలం, వూరె లక్ష్మణ్, కొర్ర రాంసింగ్‌నాయక్, ఎంపిటిసి సదా నందం, ఆదిరాల కృష్ణయ్య,కాంగ్రెస్ పార్టీ ఎన్ఎస్‌యుఐ నాయకులు, యూత్ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# బహుజన వాదానికే తాను కట్టుబడి ఉన్నా

### బిఎస్‌పి నకిరేకల్ ఇంచార్జి మేడి ప్రియదర్శిని

**చిట్యాల రూరల్, మార్చి 22, ప్రభాతవార్త:**

ఎవరెన్ని ప్రలోభాలకు గురిచేసినా తలొగ్గేది లేదని, బహుజన వాదం కోసమే తాను కట్టుబడి ఉన్నానని నకిరేకల్ నియోజకవర్గ ఇంచార్జి మేడి ప్రియదర్శిని స్పష్టం చేశారు. చిట్యాల మండలంలోని వట్టిమర్తి గ్రామంలోని తన నివాసంలో శుక్రవారం బిఎస్‌పి నకిరేకల్ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, కార్యకర్తలు సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బహుజన వాదమని చెప్పి ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ నమ్ముకున్న కార్యకర్తలను నట్టేట ముంచి బిఎస్‌పి నుంచి బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్ళారని అన్నారు. బిఎస్‌పిలోకి నాయకులు వస్తుంటారు, పోతుంటారని నకిరేకల్ నియోజకవర్గ ప్రజలు, కార్యకర్తలు ఎవరు అధైర్య పడవద్దని, తాను ఎల్లప్పుడూ కష్టసుఖాల్లో తోడుగా ఉంటానన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఉపాధ్యక్షులు పావిరాల నర్సింహ్మ యాదవ్, చేరికల కమిటి



కన్వీనర్స్ మునుగోటి సత్తయ్య, చెరుకుపల్లి శాంతికుమార్, చిట్యాల మండల అధ్యక్షులు జోగు శేఖర్, రామన్నపేట మండల ఉపాధ్యక్షులు గునిరాజు, ప్రధాన కార్యదర్శి నకిరేకంటి నరసింహ, కోశాధికారి గట్టురమేష్, మండల మహిళా కన్వీనర్ బందెల అనిత, నాయకులు బాలగోని మల్లయ్య గౌడ్, బుస్సు శ్రీకాంత్, రవి, యోగి, రాంకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విహెచ్‌పి మండల అధ్యక్షునిగా ఐతరాజు స్వామి

**సంస్థాన్‌నారాయణపురం, మార్చి 22 ప్రభాతవార్త**

విశ్వహిందూ పరిషత్ నారాయణపురం మండల అధ్యక్షునిగా జనగాం గ్రామానికి చెందిన ఐతరాజు స్వామి నియమితులయ్యారు. ఈ మేరకు భువనగిరిలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయనను ఈ మేరకు నియమిస్తూ జిల్లా అధ్యక్షులు పోత్నాక్ రఘువేంద నియమించారు. ఈ సందర్భంగా స్వామి మాట్లాడుతూ హిందువుల రక్షణ కోసం, ఐక్యత కోసం వారి సమస్యల పట్ల హిందువలను జాగృతం చేయడంలో ముందూంటు విహెచ్‌పిని మరింత బలోపేతం చేయడం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సుక్కల శ్రీశైలం, తోట భానుప్రసాద్, కన్నెబోయిన వెంకటేశం, గరిశె శేఖర్, ఉషా ౘగుల గిరిబాబు తదితరులున్నారు.



## సాగునీరు లేక ఎండిపోతున్న వరి పంటలు

**సంస్థాన్‌నారాయణపురం, మార్చి 22 ప్రభాతవార్త**



తీవ్ర వర్షాభావ పరిస్థితులు పెరగడంతో ఒక్కసారిగా భూగర్భ జలాలు తగ్గిపోవడం, కరువు ఛాయలు అలుముకోవడంతో సర్వత్రా ఆందక్షలన వ్యక్తమౌతుంది. వేసవి రాకముందే భూగర్భంలో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. రైతులు ఆరుగాలం కష్టపడి సాగు చేసిన వరి పంటలు చేతికి వచ్చే సమయానికి నీరు లేక ఎండిపోవడంతో రైతులు రోదిస్తున్నారు. ప్రభుత్వం ఎండిపోయిన పంటలపై సమగ్ర సర్వే చేయించి పరిహారం అందించాలని మహ్మదాబాద్‌కు చెందిన రైతు మునగాల మీనారెడ్డి కోరారు.

## నేడు ఈదులూరులో విద్యుత్ సరఫరా నిలిపివేత

**కట్టంగూర్,మార్చి 22,ప్రభాతవార్త**

మండలంలోని ఈదులూరులోని 33/కెవి సబ్‌స్టేషన్‌లో రిపేరు చేయనున్న నేపథ్యంలో శనివారం ఉదయం 7.00గంటల నుంచి మధ్యాహ్నం 2.00గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు మండల విద్యుత్ అధికారి(ఎఈ ఆపరేషన్) ఆర్.ఎన్.జె.కుమార్ శుక్రవారం విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు ఇట్టి విషయాన్ని గమనించి విద్యుత్‌శాఖ సిబ్బందికి సహకరించాల్సిందిగా కోరారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి గాయాలు

**డిండి, మార్చి 22,ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి గాయపడిన సంఘటన డిండి మండలకేంద్రంలో చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి డిండి ఎస్ఐ రాజు అందించిన వివరాల ప్రకారం డిండి ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా రోడ్డులో ట్రాక్టర్ డ్రైవర్ ట్రాక్టర్‌ను అతివేగంగా,అజాగ్రత్తగా యుటర్న్ తీసుకోవడంతో అటువైపుగా పల్సర్‌పై వస్తున్న రమావత్ రాజుకు ట్రాక్టర్ ట్రాలీ తగలడంతో తలకు తీవ్రంగా గాయమైంది. ఈమేరకు బాధితుని బాబాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ రాజు వివరించారు.

## తెలంగాణ రాష్ట్ర స్థాయి పద్య, వచన కవితల పోటీలకు ఆహ్వానం

**చౌటుప్పల్, మార్చి 22 ప్రభాతవార్త**

చౌటుప్పల్‌లోని విరాట్ సేన సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయిలో క్రోధి నామ సం.ర ఉగాది వేడుకలను పురస్కరించుకుని 'అవని-అమ్మ' అనే అంశంపై పద్య, వచన కవితల పోటీలను నిర్వహించడం జరుగుతుదంని విరాట్ సేవ రపతినిధులు రాచకొండ భాస్కరాచార్యులు తెలిపారు. ఆసక్తి గల కవులు, విద్యార్థినీ, విద్యార్థులు తమ కవితలను డిటిపి చేయించి వచ్చే నెల 5వ తేదీ లోపు వాణి ప్రింటింగ్ ప్రెస్, ఇంటి నెం. 5-512, చౌటుప్పల్, 508252, యాదాద్రి భువనగిరి జిల్లాకు వచ్చేలా, లేదా స్వయంగా వచ్చి అందించాలని ఆయన కోరారు. విజేతలకు వచ్చే నెల 7వ తేదీన నిర్వహించే సభలో రాచకండ అనంతాచార్య స్మృత్యర్థం రాచకండ పురస్కారంను అందజేయడం జరుగుతుందన్నారు. పూర్తి వివరాల కోసం 9848175503కి ఫోన్ చేసి తెలుసుకోవాలని ఆయన కోరారు.

## అంగన్‌వాడి కేంద్రంలో సామూహిక అన్నప్రసన్నం

**బీబీనగర్, మార్చి 22 ప్రభాతవార్త**



బీబీనగర్ మండలం రాయరావుపేట గ్రామంలోని అంగన్‌వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం సామూహిక అన్నప్రసన్న, శ్రీమంతాలు వెల్ బేబీ షోలను నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్‌వాడి సూపర్‌వైజర్ కె.లలిత మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు పోషక ఆహారం తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు లక్ష్మీ, లావణ్య, శారద, శివలీల, సుజాత, ఆయాలు మంజుల, తల్లులు, పిల్లలు తదితరులూన్నరు.

## కేతేపల్లి మండలంలో అక్రమ మద్యం పట్టివేత

**కేతేపల్లి, మార్చి 22,ప్రభాతవార్త:** కేతేపల్లి మండలంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న వారి నుంచి మద్యం బాటిళ్ళు స్వాధీనం చేసుకున్నామని కేతేపల్లి ఎస్ఐ శివతేజ తెలిపారు. గురువారం రాత్రి కొర్లపాడ్ గ్రామంలోను, శుక్రవారం ఇనుపాముల గ్రామంలోను అక్రమంగా మద్యం అమ్ముతుండగా రైడ్ చేసి ఇద్దరి వద్ద రూ. 7686 విలువ గల మద్యంను సీజ్ చేసి కేసు నమోదు చేశామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ దీపసహాయం, పిసిలు మహేష్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రగతిశీల నిర్ణయాలతో ఎంజియు ఆదర్శప్రాయంగా నిలిచింది

పాలకమండలి వీడ్కోలు సమావేశంలో ఉపకులపతి గోపాల్ రెడ్డి

నార్కట్‌పల్లి, మార్చి 22 (ప్రభాతవార్త

విద్యాపరమైన ప్రగతిశీల నిర్ణయాలతో నేడు మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం ఆదర్శప్రాయంగా నిలవడానికి పాలకమండలి సభ్యుల సహకారం మరువలేనిదని ఉపకులపతి గోపాల్ రెడ్డి అన్నారు.శుక్రవారం మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం వేదికగా జరిగిన పాలకమండలి వీడ్కోలు సమావేశం లో మాజి సభ్యులకు చిరున్మాన సత్కారం చేసి మాట్లాడారు. ఉన్నత విద్యా సంస్థల్లో విధాన నిర్ణయాల్లో కీలక భాగ్యామి అయిన పాలకమండలి దార్శనికత, సమిష్టితవం తోడ్పాటు సంస్థ ఉనికి ఉన్నతి అభ్యున్నతికి అత్యంత ఆవశ్యకమని అన్నారు.విశ్వవిద్యాలయం పాలక మండలి సభ్యుల యొక్క విశిష్ట వ్యక్తిత్వాలు, నైపుణ్యాలు, ప్రాధాన్యతలు కలగలుపుకుని సంస్థ ఉన్నతికి ప్రతి ఒక్కరూ అందించిన తోడ్పాటును వివరించి వారికి కృతజ్ఞతలు తెలిపారు.పాలకమండలి కాలంలో అనేక విధానపరమైన నిర్ణయాలతో నేడు మహాత్మాగాంధి విశ్వవిద్యాలయం అందరికీ ఆదర్శప్రాయంగా నిలిచిందని అన్నారు.వీడ్కోలు పొందిన మాజి పాలక మండలి సభ్యులు తమ తమ అనుభవాలు, భవిష్యత్తులో



పాటించదగిన సూచనలను అందేశారు.ప్రతి ఒక్కరూ స్వీయ క్రమశిక్షణ ఆత్మ ప్రబోధానుసారం బాధ్యతాయుతంగా మెలిగినప్పుడే బలమైన వ్యవస్థలు రైపొందుతాయని అన్నారు.కార్యక్రమంలో రిజిస్ట్రార్ అలువాల రవి, మాజి పాలక మండలి సభ్యులు ఆచార్య కొప్పుల అంజిరెడ్డి, ఆచార్య ఆకుల రవి, డా॥శ్రీదేవి, బోయపల్లి కృష్ణారెడ్డి, ఘనశ్యామ్, డా॥కోయి కోటేశ్వరరావు, డా॥సూర్యనారాయణ రెడ్డి, సవీందర్ కుమార్, సోమ రమేష్, కళాశాల ప్రిన్సిపాల్‌లు కె.అరుణప్రియ, సుధారాణి, డా॥మారం వెంకట రమణారెడ్డి, డా॥ప్రేమ్ సాగర్, డా॥మద్దిలేటి, డా॥ఉపేందర్ రెడ్డి, డా॥దోమల రమేష్, ఆచార్య అన్నపూర్ణ, ప్రశాంతి, రూప తదితరుల అధ్యాపకులు పాల్గొన్నారు.




## మిషన్ భగీరథ నీటికి అంతరాయం

కేతేపల్లి, మార్చి 22,(ప్రభాతవార్త:

కేతేపల్లి మండలంలోని కొన్ని గ్రామాలకు మిషన్ భగీరథ త్రాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని కేతేపల్లి యంపిడివో బి. శ్రీనివాస్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం రాత్రి నకిరేకల్ మండలం నోముల గ్రామానికి చెందిన ఒక రైతు బోరు వేస్తుండగా మిషన్ భగీరథ పైప్ డ్యామేజ్ అయిందని తద్వారా నీటి సరఫరా ఆగిపోతుందని ఆయన తెలిపారు. కేతేపల్లి మండలంలోని గుడివాడ, జంగాల కాలనీ, మేడిపల్లివారిగూడెం, కాసనగోడు, బొప్పారం, తాళ్ళకుంట, ఇప్పలగూడెం, గ్రామాలకు తాగునీటి సరఫరా నిలిచిపోయిందని వెంటనే మరమ్మతులు నిర్వహించి నీటి సరఫరాను పునఃప్రారంభిస్తామని ఆయన వివరించారు.

## ప్రతి ఒక్కరు భక్తి భావంతో మెలగాలి

మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి

**చిట్యాల రూరల్, మార్చి 22, ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ దైవ నామస్మరణతో, భక్తిభావంతో మెలగాలని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో నిర్మించిన ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవంలో ఆయన పాల్గొన్నారు. ఆలయంలోని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకులు స్వామివారి ఆశీర్వచనాలు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం స్థానిక నాయకులు, నిర్వాహకులు చిరుమర్తిని ఘనంగా సన్మానించారు. మనిషికి ఎంత సంపద ఉన్న అధ్యాత్మిక మార్గంలోనే మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఆంజనేయ స్వామి ఆశీస్సులతో పుష్కలంగా వర్షాలు కురిసి చెరువులు, కుంటలు నిండి రైతాంగం సుభిక్షంగా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కొలను సునీత వెంకటేష్‌గౌడ్, ఎంపిటిసి సభ్యుడు దేవరపల్లి సత్తిరెడ్డి, మాజీ సర్పంచ్ ఈసం బాబు, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బండారు ప్రభాకర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి మెట్టు కిరణ్ యాదవ్, మండల కార్మిక ప్రధాన కార్యదర్శి కొమురెల్లి మోహన్‌రెడ్డి, యువజన



విభాగం మండల అధ్యక్షుడు తుమ్మల నాగరాజురెడ్డి, నాయకులు కొమురెల్లి రాంరెడ్డి, నాతి శ్రీనివాస్‌గౌడ్, పైళ్ళ రఘుమారెడ్డి, సింగిరెడ్డి గోపిరెడ్డి, మెట్టు నరేష్, బండారు భరత్‌రెడ్డి, మేడి ముత్యాలు, మేడి శ్రీకాంత్, రుద్రారపు ప్రకాష్, కొమురెల్లి సంతోష్‌రెడ్డి, ఊగుడు రవికుమార్, తుమ్మల నర్సి రెడ్డి, నాగరాజు, మాజీ వార్డు సభ్యులు పార్టీ శ్రేణులు, యువనాయకులు పాల్గొన్నారు.

## కొర్లపాడ్ టోల్ గేట్ వద్ద రూ. 2.15లక్షలు పట్టివేత

కేతేపల్లి, మార్చి 22,(ప్రభాతవార్త:



కేతేపల్లి మండలం ఎన్‌హెచ్ 65 కొర్లపాడ్ టోల్‌గేట్ వద్ద గురువారం రాత్రి తనిఖీలు నిర్వహిస్తుండగా రూ. 2.15లక్షలు సీజ్ చేశామని కేతేపల్లి ఎస్ఐ శివతేజ తెలిపారు. తనిఖీలు చేసే క్రమంలో విజయవాడ నుంచి హైద్రాబాద్ వెళ్ళే బస్‌లో ఎటువంటి ఆధారాలు లేకుండా మహేందర్ అనే వ్యక్తి రూ. 2.15 లక్షలు తీసుకెళ్ళుచున్నాడని అట్టి నగదును సీజ్ చేశామని ఆయన వివరించారు. నగదు తీసుకొని వెళ్ళేవారు తగిన ఆధారాలతో ప్రయాణం చేయాలని ఆయన సూచించారు.

## మౌలిక వసతుల కల్పనకు సైమెడ్ ల్యాబ్ కృషి

చిట్యాల రూరల్, మార్చి 22, ప్రభాతవార్త:



ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనకు సైమెడ్ ల్యాబ్ కృషి చేస్తుందని పరిశ్రమ ప్రతినిధులు వాసిరెడ్డి, శ్రీనివాస్, మోహన్, రాజేంద్ర కుమార్ అన్నారు. చిట్యాల మండలంలోని ఏపూర్, పిట్టంపల్లి, బొంగోనిచెర్వు, పేరేపల్లి, మునుగోడు మండలంలోని కిష్టాపురం గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైమెడ్ వియాష్ గ్రూప్ ఆధ్వర్యంలో ఆ పరిశ్రమ యాజమాన్యం సమకూర్చిన సుమారు రూ. 10లక్షల విలువైన ఫర్నిచర్, కంప్యూటర్లు, ప్రింటర్స్, స్కూల్ బ్యాగులు, వాటర్ బాటిల్స్, నోటు బుక్స్, క్రీడా సామాగ్రి వంటి వస్తువులను వారు పంపిణీ చేసి మాట్లాడారు. పేద విద్యార్థులు ఉన్నతికి సైమెడ్ ల్యాబ్ యాజమాన్యం అండగా నిలుస్తూ విద్యాభివృద్ధికి సహకరిస్తుందన్నారు. విద్యార్థులు ఇలాంటి అవకాశాలను సద్వినియోగం చేసుకొని చదువుల్లో రాణించాలని చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలతో పాటు గ్రామాల్లో కూడా మౌలిక సదుపాయాల కల్పనకు పరిశ్రమ యాజమాన్యం కృషి చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పరిశ్రమ ప్రతినిధులు రామారావు, అచ్యుత్, వెంకటేష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## స్కార్పియో వాహనం నుండి రూ. 70వేలు పట్టివేత



**కేతేపల్లి, మార్చి 22,ప్రభాతవార్త:** విజయవాడ నుండి హైద్రాబాద్‌కు వెళుతున్న స్కార్పియో వాహనం నుండి రూ.70వేలు అనధికారిక మొత్తాన్ని స్వాధీనం చేసుకున్నారు.

## చిరుమర్తి పరామర్శ

నార్కట్‌పల్లి, మార్చి 22 (ప్రభాతవార్త



మండలంలోని అక్కెనపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కలిరెడ్డి మనోహర్ రెడ్డి, నార్కట్‌పల్లి కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ మధుసూధన్ రెడ్డిల మాతృమూర్తి అనారోగ్యం కారణంగ ఆకాల మరణం చెందగా మాజి శాసన సభ్యులు చిరుమర్తి లింగయ్య ఆమె పార్థివ దేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చూకురాలని ప్రార్థించారు.కుటుంబ సభ్యులను పరామర్శించి తమ సంతాపాన్ని తెలిపారు.ఆయన వెంట ఎంపిపి సూదిరెడ్డి నరేందర్ రెడ్డి, చెర్వుగట్టు ఎంపిటిసి మేకల రాజిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రైతు సమితి అధ్యక్షుడు యానాల అశోక్ రెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు నివాళులు అర్పించారు.

## ఘనంగా శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు

చిట్యాల, మార్చి 22, ప్రభాతవార్త:



చిట్యాల పట్టణ కేంద్రంలో శుక్రవారం శ్రీ భవాని కుమ్మర సంఘం ఆధ్వర్యంలో తొలి తెలుగు చక్రవర్తి శాలివాహన చక్రవర్తి జయంతిని ఘనంగా నిర్వహించారు. భవాని కుమ్మరి సంఘం అధ్యక్షులు కంభంపాటి నరసింహ ఆధ్వర్యంలో శాలివాహన చక్రవర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అరూరి సత్తయ్య, బొడ్డుపల్లి చంద్రశేఖర్, మిడిదొడ్డి శ్రీరాములు, ఊట్కూరి బాలకృష్ణ, బొడ్డుపల్లి లింగయ్య, సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దైవ చింతనతో సన్మార్గం

ఎమ్మెల్యే వేముల వీరేశం



చిట్యాల రూరల్, మార్చి 22, ప్రభాతవార్త: దైవనామస్మరణ సన్మార్గం వైపు నడిపిస్తుందని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. చిట్యాల మండలం పిట్టంపల్లి గ్రామంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శుక్రవారం నిర్వహించిన హోయం, ధ్వజస్తంభం ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆలయంలోని స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించారు. అర్చకులు శాలువాతో సత్కరించి, స్వామివారి ఆశీర్వచనాలు తీర్థప్రసాదాలు అందజేశారు. ఆంజనేయ స్వామి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని, ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలు సుఖసంతోషాలతో ఉండేలా చూడాలని కోరుకున్నారు. ప్రజలు నమ్మకంతో భగవంతునికి పూజలు చేసే ధైర్యంతో పాటు నమ్మకం కూడా కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు, ప్రజా ప్రతినిధులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

వార్త



## వివాదంగా మారిన పాముకుంట గ్రామ పంచాయతీ భవన నిర్మాణం

ఏడు సంవత్సరాల కింద ప్రభుత్వ నిధులతో పనులు

స్థలం తనదేనంటూ కట్టడానికి పోల్చేసిన యజమాని

ఉన్నతాధికారుల వద్దకు చేరిన ఫిర్యాదులు



**రాజాపేట ప్రభాతవార్త:** రాజాపేట మండలం పాముకుంట గ్రామంలో ఏడు సంవత్సరాల క్రితం ప్రభుత్వ నిధులతో గ్రామపంచాయతీ కార్యాలయం కోసం చేపట్టిన నిర్మాణం స్థలం తనదేనంటూ రంగ బాలస్వామి అనే వ్యక్తి కూల్చివేయడంతో సమస్య మొదలై పరిధిలు దాటి జిల్లా అధికారుల, పోలీసుల వద్దకు చేరింది. దీంతో గ్రామంలో ఆందోళన వాతావరణం నెలకొంది. వివరాల్లోకి వెళితే రాజాపేట మండలం పాముకుంట గ్రామంలో 2017 సంవత్సరంలో అప్పటి సర్పంచి జన్నేపల్లి జ్యోతి, కార్యదర్శి గనగాని శంకర్ గౌడ్, పాలకవర్గం ఫిబ్రవరి 20వ తేదీన చేసిన తీర్మానం ప్రకారం రంగ బాలస్వామికి చెందిన సుమారు 227 గజాల ఇంటి స్థలంలో గ్రామపంచాయతీ భవన నిర్మాణం చేపట్టాలని తీర్మానం చేసి, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా రూ.13 లక్షలు మంజూరు అయినట్లు కాగితాలు చెబుతున్నాయి. ఆ సమయంలో ఉపేందర్ అనే వ్యక్తి కాంట్రాక్టర్‌గా నిర్మాణం పనులు సుమారు రూ.1,70,000 పనులు అయినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. అందుకు సంబంధిత బ్యాంకు ఉపాధి కూలీల వివరాలు డబ్బులు డ్రా చేసిన వివరాలను ఆధారాలతో పలువురు గ్రామస్తులు తెలియజేశారు. అప్పటి పంచాయతీరాజ్ డీప్టీఈ వెంకటేశ్వర 30 మార్చి 2017లో డబ్బులు మంజూరి చేసినట్లు సంబంధిత ఆధారాలు అందజేశారు. అట్టి నిర్మాణాన్ని ఇటీవల గ్రామపంచాయతీ రికార్డులో పేరు వస్తున్న రంగ బాలస్వామి స్థలం తనదేనంటూ ధ్వంసం చేశారు. ఈ విషయంపై గ్రామస్తులో పోలీస్ స్టేషన్‌లో, జిల్లా కలెక్టర్, జిల్లా పంచాయతీ అధికారి, ఎంపీడీవో, ఎంపీఓ, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారి, గ్రామపంచాయతీ కార్యదర్శులకు ఫిర్యాదు చేశారు. సంబంధిత ఆధారాలను గ్రామస్తులు వారికి అందజేశారు. గ్రామపంచాయతీ ఆస్తిని, ప్రభుత్వ నిధులతో ధ్వంసం చేసిన వారిపై కేసులు నమోదు చేయాలని, గ్రామపంచాయతీ స్థలాన్ని కాపాడాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈనెల 23వ తేదీన రాజాపేట మండల పరిషత్ జనరల్ బాడీ సమావేశంలో వినతిపత్రం అందజేసి న్యాయం జరిగే వరకు పోరాడుతామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు. ఈ విషయంపై గ్రామపంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్‌ను వివరణ కోరగా గ్రామపంచాయతీ రికార్డులో రంగబాల స్వామి పేరు ఉందని, అట్టి స్థలంలో జాతీయ ఉపాధి హామీ పథకం నిధుల ద్వారా నిర్మాణం జరిగిందని, ఇట్టి విషయాన్ని అధికారులకు తెలియజేసినట్లు చెప్పారు. ఇటీవల పోలీసులు కూడా సంఘటన స్థలానికి వచ్చి విచారణ చేపట్టినట్టు కార్యదర్శి చెప్పారు.

## మహిమామృతం అమనగల్లు శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయం

పరుశురాముడు ప్రతిష్ఠించిన 108 శివలింగాలలో ఇది ఒకటి

రేచర్ల రాజులు నిర్మించి కాకతీయులచే పూజలందుకున్న చరిత్ర

ప్రతి యేటా పౌర్ణమి రోజున పార్వతి పరమేశ్వరుల కళ్యాణం

మార్చి 23 నుంచి 26 వరకు జాతర

దేవాలయ కమిటీ చైర్మన్ తాళ్ల వెంకటేశ్వర్లు - అశోక్ కుమారి





**వేములపల్లి ప్రభాతవార్త:** కాకతీయుల కాలం నాటి చరిత్ర కలిగి కోరిన కోర్కెలు తీర్చి భక్తుల కొంగు బంగారం చేస్తున్న మహిమామృతం అమనగల్లు శ్రీ పార్వతీరామలింగేశ్వర స్వామి దేవాలయం. నల్లగొండ జిల్లా వేములపల్లి మండలం అమనగల్లు గ్రామంలోని గుట్టపై కొలువై అలనాడు పరుశురాముడు ప్రతిష్ఠించిన 108 శివ లింగాలలో ఇది ఒకటిగా ఖ్యాతిచెంది, రేచర్ల రాజ వంశీయుల కాలంలో నిర్మించబడి, కాకతీయ రాజులచే పూజలందుకున్న పురాతన చరిత్రను సొంతం చేసుకున్న శ్రీ రామలింగేశ్వర దేవాలయంలో ప్రతి యేడాది పౌర్ణమి రోజున పార్వతి పరమేశ్వరుల కళ్యాణం కనుల విందుగా అంగరంగ వైభవంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామి కళ్యాణన్ని పురస్కరించుకొని మార్చి 23 నుంచి 26 వరకు శ్రీ పార్వతీ సమేత రామలింగేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో జాతరను ఘనంగా నిర్వహించడం జరుగుతుంది. అమనగల్లు గ్రామంలోని శ్రీపార్వతి రామలింగేశ్వర స్వామి దేవాలయంలో పరుశురాముడు ప్రతిష్టించినటువంటి 108 శివలింగాలలో ఇది ఒక శివలింగం కావడం విశేషం. ఇక్కడి శివలింగం విచిత్రమైన ఆకారంలో ఉంటుంది. శివలింగం లింగరూపంలో ఉండి నాలుగు పలకల ఆకారం కలిగి ఉంటుంది. ఆమనగల్లు అనగా ఆమని అని, ఆమని అంటే ప్రకృతి ఇదే కర్ణాటక భాషలో కల్లు అంటే శిలా ప్రకృతిలో ఉండేటువంటి శిలా అనగా ఆమనగల్లు అదే ఆమనగల్లుగా మారింది. ఇక్కడ ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాసంలో శ్రీ పార్వతి రామ లింగేశ్వర స్వామి కళ్యాణోత్సవం సందర్భంగా నిర్వహించే జాతరకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌ఘడ్, ఒరిస్సా, కర్ణాటక రాష్ట్రలలోని వివిధ ప్రాంతాల నుంచి భకుత్లఉ రావడం జరుగుతుందని దేవాలయ కమిటీ చైర్మన్, తాళ్ల వెంకటేశ్వర్లు-అశోక కుమారి తెలిపారు. అలనాటి రాష్ట్ర కూటులు కుందూరు చోళులు చాళుక్యులు రేచర్ల రాజు వంశీయులచే కొలవబడినటువంటి అమనగల్లు శివలింగం భక్తులు కోరినదే తడవుగా కోరిన వరములు ప్రసాధించి, సంతానం లేని ఎంతోమందికి కొంగు బంగారం చేసి సంతానం ప్రసాదించే మహిమ గల స్వామిగా భక్తులు కొనియాడుతున్నారు. మన దేశంలోని వివిధ ప్రాంతాలతో పాటు దేశ విదేశాలలో ఉన్నటువంటి భక్తుల పాలిట కల్పతరువు గుట్టమీద కొలువైన శ్రీ పార్వతీరామలింగేశ్వర స్వామి అని భక్తుల ప్రగాఢమైన విశ్వసం. ఆనాడు సామంతరాజ్యం అయిన ఆమనగల్లు వెయ్యి సంవత్సరాల చరిత్ర కలిగి ఉంది. శ్రీ పార్వతి రామలింగేశ్వర స్వామితో పాటు గుట్ట మీద మహిషాసురమర్దిని, బ్రహ్మ విష్ణు, మహేశ్వరులు, ఆంజనేయ స్వామి దేవతామూర్తుల విగ్రహాలు దర్శనమిస్తారు. ఈ దేవాలయం గొడలు, శిలపాలకంపై రేచర్ల రెడ్డి రాజులు నిర్మించిన ఆలయ ఆనవాళ్లు కనిపిస్తున్నాయి. ప్రపంచంలో మరేక్కడా లేని విధంగా శివలింగంపై ఆవు దూడ ఒక పక్క నంది మరో పక్క ఏనుగు బొమ్మలు చెక్కబడి ఉన్నాయి. దాదాపు వెయ్యి సంవత్సరాల క్రితం ఈ ప్రాంతాన్ని పాలించిన రాజాధిరాజులు పరిపాలన చేసుకుంటూ వరాది ఈశ్వరుడు అనేటటుఇవంటి నామధేయంతో శ్రీ పార్వతిరామలింగేశ్వర స్వామిని పూజించేవారు. అంటే కోరినకోర్కెలు ఎమ్మటే తీర్చేటువంటి ప్రదాత అని అర్థం. శివలింగంపై చక్రం, ఖడ్గం కామదేను ఈ విధంగా నాలుగు పక్కల నాలుగు చిహ్నాలు కలిగి ఉన్నాయి. ఆమనగల్లు దేవాలయం స్థల దుర్గంగా ఉండేదని, ఇక్కడ ఉన్నటువంటి శ్రీ పార్వతిరామలింగేశ్వర స్వామి దేవాలయం సూర్యాపేట జిల్లాలోని పిల్లలమర్రి, నల్లగొండ జిల్లా కేంద్రంలోని పానగల్లు, నార్కట్ పల్లి మండలంలోని చెర్వుగట్టు ఆలయల కంటే ముందే ఉన్నటువంటి దేవాలయమని వేద పండితులు సతీష్ శర్మ, మణిశర్మ తెలిపారు. మరెక్కడ జరగనట్టుగా కామ దహనం రోజున అంటే పౌర్ణమి రోజు శ్రీ పార్వతి రామ లింగేశ్వర స్వామి విశేష ప్రదంగా కళ్యాణం నిర్వహించడం జరుగుతుంది. తదనంతరం స్వామివారు అగ్ని గుండాలు నుంచి బయటికి వచ్చి అంగరంగ వైభవంగా గ్రామోత్సవం నిర్వహించడం జరుగుతుంది. ప్రతి సంవత్సరం మహాశివ రాత్రి నుండి పదిహేను రోజులు ఫాల్గుణ పౌర్ణమి వరకు పాను సరాలు అనే పేరుతో సంతానం లేనటువంటి దంపతులు ఆలయంలో రాత్రి నిద్రచేయడం జరుగుతుంది. స్వామివారి సన్నిధిలో భక్తులు కోరుకున్న కోరికలు తీరి కొంగుబంగారమై, ఆర్థిక ఆరోగ్య కుటుంబ, ఎటువంటి సమస్యలు సమసిపోతాయని ఈ ప్రాంత ప్రజల నమ్మకం. ఆలయంలో 11 అమావాస్య రాత్రులులు నిద్ర చేసిన భక్తులకు స్వామి అనుగ్రహం పొందుతారని, వివాహ ప్రాప్తికై పౌర్ణమి రోజు నిద్ర చేయడంతో పార్వతీ పరమేశ్వరులు అనుగ్రహాన్ని పొందడం జరుగుతుందని భక్తుల విశ్వాసం. ప్రతి కార్తీక, శ్రావణ మాసాలతో పాటు ఫాల్గుణ, ఆశ్వీయుజ మాసంలో ఉత్సవాలు నిర్వహించడం జరుగుతుంది. గుట్టకింద కొలువైన భద్రకాళీ అమ్మవారికి ప్రతి సంవత్సరం ఘనంగా ఉత్సవాలు నిర్వహించి బోనాలు సమర్పించడం జరుగుతుంది. జాతర సందర్భంగా కబడ్డీ, క్రికెట్, క్యారం, చెస్, ఎడ్ల పందాలు, కోలాటం లాంటి రాష్ట్రస్థాయి క్రీడా పోటీలు నిర్వహించి దాతల సహకారంతో నగదు పురస్కారాలు అందించి క్రీడాకారులను ప్రోత్సాహించడం జరుగుతుంది. మరెక్కడా కనిపించని విధంగా గండ దీపాలు అనేటువంటి వారు స్వామి సన్నిధిలోని గండ దీపాన్ని పట్టుకుని దేవాలయం చుట్టూ ప్రదక్షినలలు చేసి దీపాన్ని స్వామి వారికి సమర్పించినట్లయితే అపమృత్యు దోషాలు తొలగిపోతాయని ప్రతీతి. ఫాల్గుణ మాసం శనివారం నుంచి అంగరంగ వైభవంగా నిర్వహించనున్న బ్రహ్మోత్సవాలకు భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పార్వతి పరమేశ్వరుల ఆశీస్సులు పొందెందుకు పోటీ పడుతారు. దేవాలయంలో 365 రోజులు సూర్యాస్తమయం సమయంలో స్వామికి సూర్య కిరణాలు తాకడం విశేషం. ఇది మహోన్నతమైన, అద్భుతమని భక్తులు విశ్వసిస్తారు.



## యథేచ్ఛగా హరితహారం

# చెట్ల నరికివేత



రోడ్డు వెంట చెట్లకు రక్షణ కరువు

ప్రకృతిని ఆస్వాదించే లోపే చెట్లు నేలమట్టం

విద్యుత్ తీగలకు అడ్డు వస్తున్నాయని నరికేస్తున్న వైనం

పట్టింపులేని అధికార యంత్రాంగం

**మునుగోడు, మార్చి 22, ప్రభాతవార్త:** గత ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హరితహారం పథకం అధికారుల అవగాహన లోపంతో నీరు గారిపోతుంది. హరితహారం పథకం కోసం ప్రతీ యోటా కోట్లాది రూపాయలు ఖర్చు పెట్టి నాటిన చెట్లకు రక్షణ కరువైంది. అధికారుల నిర్లక్ష్యంతో నాటిన మొక్కలు గొడ్డలి వేటకు గురవుతున్నాయి. హరితహారంలో భాగంగా రోడ్ల పక్కన నాటిన మొక్కలు పూర్తిగా విద్యుత్ తీగల కిందనే అధికంగా ఉన్నాయి. ఈ మొక్కలు రాసుకున్నారు. ప్రభుత్వ లక్ష్యం నెరవాలంటే అధికారులు మొక్కలు పెంచాలని ఉద్దేశం మరిచారు. అధికారుల లక్ష్యం ఒక్కటే మొక్కలు నాటాలి లెక్కలు రాయాలి. ఆ మొక్కలు పెరిగి పెద్దయ్యాక ఎలా ఏపుగా పెరుగుతాయని గుర్తించడంలో అధికారులు విఫలం అయ్యారు. హరితహారంలో నాటిన మొక్కలు పెరిగి పకృతిని ఆస్వాదించేలోపే చెట్లను నరికి వేస్తున్న సంఘటన నల్లగొండ జిల్లా మునుగోడు మండలంలో కళ్ళకు కట్టినట్లు దర్శనం ఇస్తున్నాయి. ప్రజలందరినీ భాగస్వాములను చేస్తూ, అధికారులు, ప్రజాప్రతినిధులు ప్రభుత్వ, ప్రైవేటు ఖాళీ స్థలాలతోపాటు, ఇళ్ళలో, పొలాలు, చెరువులు గట్ల వెంట, ఆర్ అండ్ బి రహదారి వెంబడి అట్టహాసంగా మొక్కలను నాటారు. అవి పెరిగి పెద్దవికాగానే విద్యుత్ తీగలకు అడ్డువస్తున్నాయిని అడ్డూ అదుపు లేకుండా విద్యుత్‌శాఆఖ అధికారులు యథేచ్ఛగా ఏపుగా పెరిగిన చెట్లను నరికి వేయడం చూస్తుంటే ప్రాణం తరుక్కుపోతుంది. తీగలకు తగులుతున్నాయనే నెపంతో చెట్లను నరికి వేస్తుంటే అధికారులు ఎందుకు పట్టించుకోవడం లేదనే విమర్శులు వినిపిస్తున్నాయి. పెద్దఎత్తున రోడ్లకి ఇరువైపుల చెట్లు నరికివేతకు గురౌతున్నపప్పటికి ఇటు మండల అభివృద్ధి అధికారులు కానీ, అటు అటవీ ఉద్యానవన శాఖ అధికారులు చూసిచూడనట్లుగా వ్యవహరింస్తున్నారు. సొంత ప్లాట్లలో పెరిగిన చెట్లను తొలగించడానికి అనుమతుల పేరుతో ఇబ్బందులకు గురి చేసే అధికారులు ఎంతో ప్రజాధనం వెచ్చించి హరితహారంలో భాగంగా పెంచిన చెట్లను ఎలాంటి అనుమతులు లేకుండా ఇష్టం వచ్చినట్లు నరికేస్తున్నా కనీసం చర్యలు చేపట్టే వారే కరువైయ్యారని మండల ప్రజలు వాపోతున్నారు. ఇకనైన అధికారులు స్పందించి చెట్లు నరికివేతకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని పర్యావరణ పచ్చదనాన్ని కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

### చెట్లను నరికి వేయడం విచారకరం...

బీసీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు నేరటి మల్లేష్ యాదవ్



ప్రజాధనం వెచ్చించి పెంచిన హరితహారం చెట్లను కాపాడాలి. చెట్లను నరికి వేయడం విచారకారమం, విద్యుత్ తీగల నెపంతో చెట్లను నరికివేత పర్యావరణం దెబ్బతింటుంది. చెట్లసంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. హరితహారంలో భాగంగా మొక్కలు నాటి వాటి

### ఆర్ అండ్ బి అధికారులు చర్యలు చేపట్టాలి..మాజీ ఎంపిటీసి పందుల భాస్కర్



ఆర్ అండ్ బి రోడ్డు ఆధీనంలో ఉండవలసిన భూమిని రోడ్డు వెంట ఉన్న సమీప ప్రజలు రోడ్డుకి ఇరువైపులా కబ్జాలు చేయడం వల్లన మొక్కలను రోడ్డుకు నాటవలసిన పరిస్థితి కనిపిస్తున్నది. ఆర్ అండ్ బి అధికారులు తమ ఆధీనంలోని భూమిని కాపాడాలనే ఆలోచన కూడా లేకుండా తమకేమీ పట్టనట్లుగా నిర్లక్ష్యంగా వదిలిపెట్టడం వల్లనే యధేచ్ఛగా రోడ్డును కబ్జా చేసుకుని కబ్జాదారులు ఇండ్ల నిర్మాణం వెంటనే స్పందించి కబ్జాదారల నుండి రోడ్డు భూములను కాపాడాలని కోరారు.

## పరిహారం చెల్లించి వ్యవసాయ రైతులను ఆదుకోవాలి

మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి



**భువనగిరి/భూధాన్‌పోచంపల్లి, ప్రభాతవార్త :** ఆరుగాలం చెమటోడ్చి పండించిన పంటలు చొరుపొట్ట దశలలో ఎండిపోయిన పంటలకు పంట నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని మాజీ మంత్రి గుంతకండ్ల జగదీశ్వర్‌రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన పోచంపల్లి మండలంలోని అంతమ్మగూడెం పరిధిలోని నీళ్ళు లేక కరెంటు లో వోల్టేజీ కారణంగా ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో వ్యవసాయం రైతులు పండుగ చేసుకునే తరహాలో ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ కొద్ది నెలలకే పంటలు ఎండిపోయి అన్నదాతలు అన్నమో రామచంద్ర అని గోడు వెల్లబోసుకునే దుస్థితి నెలకొందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. పంట ఎండిపోయిన రైతులకు పరిహారం చెల్లించి ఆదుకోకపోతే బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు. జిల్లా పరిధిలో ఏ గ్రామంలో ఏ రైతు పంట ఎన్ని ఎకరాలలో ఎండిపోయిందో నివేదిక తెప్పించుకుని సకాలంలో రైతుల పరిహారం చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీచైర్మన్ వెలిమినేటి సందీప్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే బూడిద భిక్షమయ్యగౌడ్, నాయకులు చింతల వెంకటేశ్వర్‌రెడ్డి, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ చేతగాని తనం వల్ల రైతులు రోడ్డుమీద పడుతున్నారు : మాజీ మంత్రి జగదీష్‌రెడ్డి





**హాలియా, ప్రభాతవార్త. మార్చి 22 :** కాంగ్రెస్ పార్టీ చేతగానితనం వల్ల రైతులు రోడ్డుమీద పడుతున్నారని మాజీ మంత్రి, సూర్యపేట ఎమ్మెల్యే గుంతకండ్ల జగదీష్‌రెడ్డి అన్నారు. శుక్రవారం అనుముల మండలం కొట్టాల, చల్మారెడ్డిగూడెం గ్రామాలలో ఎండిన పంట పొలాలను ఎమ్మెల్సీ ఎంసీ కోటిరెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు నోముల భగత్, రమావత్ రవీంద్రకుమార్‌లతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ 100 రోజుల పాలనలో అంతా కరువు అలుముకుందని, సీఎం, మంత్రులు తెలంగాణను దోచుకొని డిల్లీకి ముడుపులు చెల్లిస్తున్నారన్నారు. పార్టీలో చేరికల కోసం గేట్లు ఎత్తడం కాదు, ముందు నాగార్జునసాగర్ గేట్లెత్తి రైతులకు నీళ్లందించాలన్నారు. ఇలా రైతులు నీళ్ల లేక ఇబ్బందులు పడుంటే సీఎంగా కేసీఅర్ ఉంటే భూమి అకాశాన్ని ఒకటి చేసైనా సరే రైతులకు నీళ్ల అందించే వారన్నారు. పంట పొలాలు ఎండిపోతా ఉంటే కేసీఅర్ హృదయం ద్రవించిపోతున్నదన్నారు. ఏఒక్క మంత్రి కానీ, ఎమ్మెల్యే కానీ రైతులనుకనీసం కన్నెత్తికూడా చూడడం లేదని విమర్శించారు. నాగార్జునసాగర్ కింద టెల్‌పండ్ పదమే వినకుండా చివరి భూములకు నీళ్ల అందించిన ఘనత బీఅర్ఎస్ ప్రభుత్వానిదన్నారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం చుక్కనీటిని కూడా అందించలేదని, మేజర్ల వద్ద పోలీసులను కాపలా పెట్టి పాలేరు జలశాయినిక నీళ్ల ఇచ్చారుకానీ ఇక్కడ ఎండిపోతున్న పొలాలకుమాత్రం నీరు ఇవ్వలేదన్నారు. ఒక్క తరి నీళ్ల ఇస్తే పంటలు గట్టేక్కవని, సాగర్ అయకట్టు కిందనే రెండు లక్షల ఎకరాల్లో ఎక్కడిక్కడక పంటలు ఎండిపోయాయయని, రైతులు కోట్ల రూాయలు నష్టపోయారని, ఇప్పటికైనా ప్రభుత్వం నష్టపరిహారం అందించి రైతులను అదుకోవాలని డిమాండ్‌చేశారు. కార్యక్రమంలో మాజీ కార్పోరేషన్ చైర్మన్ రాంచందర్‌నాయక్, భువనగిరి,యాద్రాద్రి జెడ్పీ చైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డి, ఎంపీపీలు, ఫాక్స్ చైర్మన్లు, మండల పార్టీ అధ్యక్షులు, బీఅర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కబ్జాకోరుల కబంధ హస్తాల ఖబరస్థాన్ దారిని విముక్తి చేయండి

ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి ముస్లీం సోదరుల విజ్ఞప్తి





**మర్రిగూడ, 22మార్చి, ప్రభాతవార్త:** కబ్జాకోరుల కబంధహస్తాలనుండి ఖరస్థాన్‌కు వెళ్లే దారికి విముక్తి కల్పించాలంటూ మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి శుక్రవారం మర్రిగూడ మండల కేంద్రం మైనార్టీ సోదరులు మాజి చైర్మన్ మాస నీలిమా చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మొరపెట్టుకున్నారు. మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అభివృద్ధి పనులపై సుడిగాలి పర్యటనలో భాగంగా కబ్జాకు గురైన కబరస్థాన్ దారిని పరిశీలించారు. అనాదిగా ఇక్కడినుండి ఎరుగండ్లపల్లికి డొంక దారి ఉండేదని, నిన్నమొన్నటి వరకు ఉన్న ఈ బాటను కొందరు పెత్తందారులు ఆక్రమించుకుని సంబందిత రెవెన్యూ అధికారులతో కుమ్మక్కయ్యారని ఈ సందర్భంగా మైనార్టీ ముస్లీం సోదరులు ఎమ్మెల్యేకు తమ గోడును వెల్లబుచ్చుకున్నారు. పలుమార్లు స్థానిక తహసీల్దార్‌కు వినతిపత్రాలు అందించిప్పటికీ చర్యలు చేపట్టడంలో విఫలం అయ్యారని, అందువల్ల తమ దృష్టికి తీసుకువచ్చామని వారు తెలిపారు. సర్వే నెంబరు 166,12 ఫీట్ల రోడ్డు వదిలి రెవెన్యూ అధికారులు సర్వే చేయించారని కూడా తెలిపారు. 2019 జూన్ నెలలో సర్వే చేసి పంచనామా నిర్వహించిన రికార్డులను వెల్లడించారు. ఇట్టి విషయాలను ప్రస్తుత తహసీల్దార్‌కు తెలిపినప్పటికీ మొక్కుబడిగా వ్యవహరిస్తూ, నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ పెత్తందార్లకు కొమ్ము కాస్తున్నారని మైనార్టీ ముస్లీం సోదరులు ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి వివరించారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే కబరస్థాన్ దారిని కబ్జా చేసినవారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు తక్షణమే చండూరు ఆర్డీవో డి.సుబ్రమణ్యం, మర్రిగూడ తహసీల్దార్ శ్రీనివాస్‌కు ఆదేశాలు చేస్తామని వారికి హామి ఇచ్చారు. అదేవిదంగా పూర్వ కాలంనుండి ఉన్న స్మశాన దారిని కబ్జా చేసినవారిపై చట్టరీత్యా చర్య తప్పవని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాందాస్ శ్రీనివాస్, మాజి ఎంపిటిసి వెంకటపేట బాలయ్య మైనార్టీ ముస్లీం సోదరులు ఎండి జబ్బార్, కోఆప్షన్ మెంబర్ యాకోబు, మాజి కోఆప్షన్ మెంబర్ యాసిన్, షర్ఫుద్దీన్, నజీముద్దిన్, జమాలుద్దీన్, ప్రింటింగ్ ప్రెస్ హబీబ్, అశోక్, జమ్ముల వెంకటేష్‌గౌడ్, మత పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

**నిర్లక్షం వహిస్తున్న అధికారులు, ప్రజా ప్రతినిధులు:**

గతంలో మర్రిగూడ ఎంపిపి మెండు మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక తహసీల్దార్ శ్రీనివాస్ సమక్షంలో పూర్తిస్థాయిలో దారిని కబ్జా చేయకముందే విచారణ జరించామని ముస్లీం మైనార్టీ సోదరులు తెలిపారు. విచారణ జరిపిన తరువాత పూర్తి స్థాయిలో కబ్జాకు గురైనప్పటికీ తహసీల్దార్‌గాని, స్థానిక ప్రజా ప్రతినిధులుగాని, నాయకులుగనాఇ ఎమాత్రం పట్టించుకోకుండా నిర్లక్ష్యధోరణి అవలంభిస్తూ ఉన్నారని, రెవెన్యూ అధికారులు మాత్రం పెత్తందారులకు కొమ్ము కాస్తూ పూర్వకాలంనుండి ఉన్న రహదారిని పూర్తి స్థాయిలో పెత్తందారులకు అప్పగించినట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయని, అక్కడక్కడా ప్రజలద్వారా చెవులు కొరక్కుంటున్నారు.

## జీవకోటికి నీరే ప్రాణధారం

జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు



**ప్రభాతవార్త సూర్యాపేట:** జీవకోటికి నీరే ప్రాణధారమని జిల్లా కలెక్టర్ ఎస్.వెంకటరావు తెలిపారు. శుక్రవారం ప్రపంచ నీటి దినోత్సవ సందర్భంగా జిల్లా కలెక్టరేట్ ఉద్యోగులకు ఇంకుడు గుంతల నిర్వహణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో అన్ని గ్రామాలు, మున్సిపాలిటీలో ప్రతి ఇంటిలో ఇంకుడు గుంత ఉండేలా అధికారులు అవగాహన కల్పించాలని సూచించారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా కలెక్టర్ ప్రతి ఒక్కరితో నీరు పోసి మొక్కని కాపాడాలి-ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలి అని నినాదం ఇపించారు. అనంతరం ఉద్యోగులతో నీటి ప్రతిజ్ఞ చేపించారు. ఈ కార్యక్రమలో డిఆర్‌డివో మధు సూదన్ రాజు, జెడ్పి సీఈవో వివి అప్పారావు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, కలెక్టరేట్ ఎవో సుదర్శన్ రెడ్డి, సూపరిటీడెంట్ పద్మారావు, ఎన్నికల పర్యవేక్షకులు శ్రీనివాసరాజ్, ఉద్యోగులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకే బడుల నిర్వహణ బాధ్యత

త్రిపురారం,22మార్చి,ప్రభాతవార్త:

వివిద యాజమాన్యాల పరిధిలో నిర్వహిస్తున్న ప్రభుత్వ పాఠశాలల్లో పాఠశాల యాజమాన్య కమిటీలను రద్దు చేసి వాటి స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం జివో నెంబర్ 41 ద్వారా "అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ"లను ఏర్పాటు చేసింది.పాఠశాల అభివృద్ధి కొరకు పని చేసే ఈ కమిటీలు పాఠశాలలో ప్రాథమిక మౌలిక వసతుల కల్పనను పటిష్ఠం చేయడంతోపాటు తాగునీటి సౌకర్యం, మరమ్మతులు,మరుగుదొడ్ల నిర్మాణం,పాతవాటిని పునరుద్ధరిచండం,తరగతి గదుల విద్యుదీకరణ,పాఠశాల ప్రాంగణంలో పారిశుధ్య నిర్వహణ,సోలార్ ప్యానెల్ ఏర్పాటు,ఏకరూప దుస్తుల కుట్టుపని తదితర బాధ్యతలను ఈ కమిటీలు చేపటనున్నట్లు విద్యాశాఖ అధికారులు తెలిపారు.గ్రామాలలో గ్రామ సమాఖ్య,పట్టణాలలో ఏరియా సమాఖ్య అధ్యక్షురాలు కమిటీకి అధ్యక్షురాలుగా వ్యవహరించడంతోపాటు,పాఠశాల ప్రధానోపాధ్యాయులు కన్వీనర్‌గా బాధ్యతలు నిర్వహిస్తారన్నారు.ప్రభుత్వం పాఠశాల అభివృద్ధికి కేటాయించే నిధులను సంయుక్తంగా ప్రాధాన్యతా




క్రమంలో వినియోగించనున్నట్లు తెలిపారు.వీరితోపాటు 1నుండి 8వ తరగతి వరకు ప్రతి తరగతినుండి ముగ్గురు తల్లులనుకమిటీ సభ్యులుగా నియమించనున్నట్లు వెల్లడించారు. మండలంలోని 32 ప్రాథమిక,4 ప్రాథమికోన్నత,5 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలతోపాటు 1 ఆదర్శ,1 కెజిబివి పాఠశాలల్లో ఈ కమిటీలు పని చేయనున్నట్లు తెలిపారు.

# మిల్లర్లు సిండికేట్‌గా మారి రైతులను దోచుకుంటున్నారు: బంటు

మిర్యాలగూడ,మార్చి 22 ప్రభాతవార్త

మిర్యాలగూడ పట్టణ, పరిసర ప్రాంతాల్లోని రైస్‌మిల్లర్లు సిండికేట్‌గా మారి ధాన్యాన్ని కొనుగోలు చేయడంలో రైతుల్ని దోచుకుంటున్నారని సిపిఐ అనుబంధ రైతు సంఘం జిల్లా కార్యనిర్వాహఖ అధ్యక్షులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం స్థానికంగా అయన విలేకర్లతో మాట్లాడుతూ ధాన్యం విత్తనాలు అమ్మే నాటి నుండి అరు గాలం శ్రమించి ఎన్నో వ్యయ ప్రయాసలకోర్చి పండించిన పంటను కొనుగోలు చేయడంలో రైతులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. యాసంగి ధాన్యం విక్రయ ప్రారంభం సమయంలో రూ.2700 వరకు ఉన్న ధర ప్రస్తుతం 2000 నుండి 2300 వరకు ఉందన్నారు. రైతులకు న్యాయం చేయాల్సిన వివిధశాఖల అధికారుల నిర్లక్ష్య వైఖరితో, వారి పర్యవేక్షణ కొరవడి ధాన్యం కొనుగోలులో మిల్లర్లు తాలు, తేమ, పచ్చగింజ సాకుతో తమ ఇష్టారాజ్యంగా వ్యవహరించి రైతులకు తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. జిల్లా కలెక్టర్



అధ్వర్యంలోని వివిధశాఖల అధికారులు రైతులకు గిట్టుబాటు ధర కల్పించేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. అయన వెంట రైతులు సైదులు, మధుబాబు, వెంకన్న, కొండలు, రమేష్, కొండలున్నారు.

# సోదర భావానికి ప్రతీక ఇఫ్తార్

## ఎమ్మెల్యే బిఎల్ఆర్

మిర్యాలగూడ, మార్చి 22 ప్రభాతవార్త

సోదరభావానికి ప్రతీక రంజాన్ ఇఫ్తార్ అని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. శుక్రవారం సాయంత్రం 36వ వార్డు కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అబ్దుల్లా అధ్వర్యంలో మస్జీద ే-ఏ-సం ాయేమీర్‌అలం(పెద్దమజీద్)లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్‌విందులో ఎమ్మెల్యే బిఎల్ఆర్ పాల్గొని ప్రసంగించారు. అనంతరం ఎమ్మెల్యేను అబ్దుల్లా ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మీనా కళాశాల చైర్మన్ మహిమూద్‌అలీ, మౌలానామగ్దూం, అహ్మద్‌చావుస్, అక్బర్, కరిముల్లా, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు నూకల వేణుగోపాల్‌రెడ్డి, డిసిసి ప్రధానకార్యదర్శి చిలుకూరి బాలు, యూత్ అధ్యక్షులు అజారుద్దీన్, జమ్మియతుల్, అవాం అధ్యక్షులు సమీఖాద్రి, కౌన్సిలర్లు జాని, సలీం, దేశిడి శేఖర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్



శ్రీనివాస్, యూత్ ఉపాధ్యక్షులు ఇమ్రాన్, సీనియర్‌జర్నలిస్టులు ఖాజహమీదొద్దీన్, అస్లాం, అరీఫ్, కాంగ్రెస్ నాయకులు, ముస్లీం మైనార్టీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ తదితరులు పాల్గొన్నారు.

# రాజాపేటలో బేటి బచావో బేటి పడావో కార్యక్రమం

రాజాపేట ప్రభాతవార్త:

జిల్లా మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బేటి బచావో బేటి పడావో కార్యకలాపాలు భాగంగా బేటి జన్మోత్సవం సందర్భాన్ని ఉద్దేశించి జిల్లా మహిళా సాధికారత బృందం ఆడపిల్లలకు జన్మనిచ్చిన తల్లిని సత్కరించడం ద్వారా బాలింతలకు పుట్టిన ఆడబిడ్డలకు చీరలు, ఫ్రాకులు పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం రాజాపేట మండలం నెమిల అంగన్వాడీ కేంద్రం-1లో జరిగింది. దీనిలో పోషన్ పక్వాడ మాసం కార్యక్రమం కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాజాపేట సెక్టార్ సూపర్వైజర్ రమణకుమారి, జిల్లా మహిళా సాధికారత కేంద్రం హర్ష, నికిత, మనీషా, సుమలత, అంగన్వాడీ టీచర్ పద్మ, ఆడబిడ్డ తల్లి, పాప, అమ్మ, అత్తగారు పాల్గొన్నారు. చల్లూరు, నర్సాపురం గ్రామాల్లో పోషన్



పక్వాడ సమావేశాలు నిర్వహించి పోషకాహారంపై తల్లులకు అంగన్వాడీ టీచర్లు బాలమని, మంజుల, పెంటమ్మ అవగాహన కల్పించారు. అంగన్వాడీ టీచర్ పద్మతో పాటు శోభ రాణి విజయలక్ష్మి తల్లులు కిషోర్ బాలికలు పాల్గొన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ ఎన్నిక

తుర్కపల్లి ప్రభాతవార్త:

తుర్కపల్లి మండలం గంధమల్ల గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా కమిటీ చైర్మన్‌గా చెక్కల భాగ్యమ్మ, కన్వీనర్‌గా ప్రధానోపాధ్యాయుడు ఎట్టయ్య, ఉపాధ్యాయులు అరుణ, రాణి, వెంకటేశం, మాజీ ఎస్ఎంసీ చైర్మన్ కనకయ్య, 15 మంది సభ్యులతో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు.






# జల వనరులను సద్వినియోగం చేసుకోవాలి

త్రిపురారం,22మార్చి,ప్రభాతవార్త:

మానవాళి మనుగడకు శుద్ధమైన జలాలు అవసరమని వాటిని సంరక్షించుకునేందుకు జల వనరులను కలుషితం చేయవద్దని ఐసిడిఎస్ సూపర్వైజర్ ఫరీదాబేగం అన్నారు.పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని మీట్యాతండాలోని అంగన్వాడీ కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఆమె ప్రపంచ జల దినోత్సవ ఆవశ్యకతపై మాట్లాడుతూ పంటలకు ,మనుషులకు,పశువులకు సాగు,తాగు నీరందించే చెరువులు,కుంటలు,చిన్ననీటి వనరులలో ఆహార వ్యర్థాలను ,ప్లాస్టిక్ కవర్లు,ఇతర వ్యర్థ్యాలను వేయవద్దన్నారు.భూగర్భ జలాల ద్వారా జల సంరక్షణకు ఇంకుడు గుంతలను వినియోగించుకోవాలని అన్నారు. అదేవిదంగా ఆహాక కల్తీని అరికట్టేందుకు అవగాహన కలిగి ఉండటంతోపాటు చిరుధాన్యాల వినియోగానిన పెంచాలన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వాతి,అంగన్వాడీ టీచర్లు మంజు ల,లక్ష్మి,సు నీత,భద్ర,వి జయలక్ష్మి,అంగన్వాడీ సహాయకులు,తల్లులు,కిషోర బాలికలు,త ్దితరులు ఉన్నారు.

# మీనా మహిళా కళాశాలలో జామ్ మేళా విజయవంతం

మిర్యాలగూడ,మార్చి 22 ప్రభాతవార్త



మిర్యాలగూడ పట్టణంలోని మీనా మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం ఏర్పాటు చేసిన జాబ్‌మేళా విజయవంతమైంది. హైకి/24/7 ఏఐ సాఫ్ట్వేర్ కంపెనీల అధ్వర్యంలో చేపట్టిన జాబ్‌మేళకు 300మంది హాజరయ్యారు. హైకీ కంపెనీ 21,24/7 సంస్థ 80 మందిని ఎంపిక చేశారు. అనంతరం ఎంపికైన విద్యార్థులకు కళాశాల చైర్మన్ ఎండి మహిమూద్‌అలీ నియామకపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో హైకీ డైరెక్టర్ గౌతమ్‌రెడ్డి, సుధీర్, డైరెక్టర్ షహలబూతుల్, ప్రిన్సిపల్ సునీత, వాణి, ఫయాజ్, రమేష్, రాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా చక్రవర్తి జయంతి ఉత్సవాలు

మిర్యాలగూడ, మార్చి 22 ప్రభాతవార్త




మిర్యాలగూడ పట్టణంలోని ఎన్ఎస్‌పి క్యాంపులో కుమ్మరి శాలివాహన చక్రవర్తి జయంతి ఉత్సవాలను శుక్రవారం మిర్యాలగూడ నియోజకవర్గ కుమ్మరి సంఘం అధ్యక్షుడు మల్లికంటి వెంకటయ్య అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం అయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ చక్రవర్తిని ప్రతి ఒక్కరూ అదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షుడు మల్లికంటి అంజయ్య, బిసి సంఘం నాయకులు చేగొండి మురళీయాదవ్, కిరణ్, సురేష్, మల్లికంటి నాగమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నర్సరీలలో మొక్కలను సంరక్షించాలి

## జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్

పెన్‌పహాడ్,22మార్చి,ప్రభాతవార్త:

మండలంలోని గ్రామాలలో వన నర్సరీలలో పెంచుతున్న మొక్కలకు తగిన నీటిని అందించి సంరక్షించాలని జిల్లా పంచాయతీ అధికారి సురేష్ కుమార్ అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని అనంతారం గ్రామ పంచాయతీని సందర్శించి గ్రామంలో ఉన్న వన నర్సరీని ఆకస్మికంగా పరిశీలించి మాట్లాడారు. ఈ సంవత్సరం మొక్కలు నాటడంకోసం మొక్కలను సిద్ధం చేయాలని,ప్రతి రోజు నీరు అందించాలని అన్నారు.నర్సరీలలోని మొక్కలకు షిఫ్టింగ్,గ్రేడింగ్ చేయాలని సూచించారు.గ్రామ పంచాయతీలో చేతి పంపు పని చేస్తుందాలేదా అని పరిశీలించారు.పశువుల తొట్టిలో నీళ్లు నింపడంపై సంతోషం వ్యక్తం చేశారు.వేసవిలో పశువులకు నీరు అందుబాటులో ఉంచాలని సూచించారు.గ్రీన్‌డే ఫ్రైడేలో భాగంగా మొక్కలకు నీరు కొట్టారు.గ్రామ



పంచాయతీలో ఉన్న అన్ని మొక్కలకు,ప్రకృతి వనాల మొక్కలకు రెగ్యులర్‌గా నీరు అందించాలని సిబ్బందికి సూచించారు.గ్రామంలోని ప్రజలకు తాగునీటి సమస్య రాకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి నరేష్,పంచాయతీ కార్యదర్శి రాజేష్,సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## ఒదండు మైసమ్మ ఆలయంలో హుండీ లెక్కింపు

ఆత్మకూర్(ఎస్),22మార్చి,ప్రభాతవార్త:



మండల పరిధిలోని దండుమైసమ్మ ఆలయంలో శుక్రవారం భక్తులు వేసిన కానుకల హుండీ లెక్కింపు నిర్వహించారు. 84 రోజులకుగాను 4లక్షల,54వేల, 594 రూపాయల ఆదాయం వచ్చినట్లు ఈవో కుషలయ్య తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ ఇన్‌స్పెక్టర్ వెంకటలక్ష్మి, ఆలయ సిబ్బంది నాగేశ్వర్‌రావు,సైదులు, నగేష్, శ్రీనివాస్ స్టాలి న్,స తీష్, కిరణ్,రమేష్,తదితరులు పాల్గొన్నారు.

## 1.61 లక్షల నదగు స్వాధీనం

ఆత్మకూర్(ఎస్),22మార్చి,ప్రభాతవార్త:

పార్లమెంటు ఎన్నికల కోడ్ అమలులో ఉన్నందున మండల పరిధిలో పోలీసులు విస్తృత తనిఖీలు చేపట్టారు.ఇందులో భాగంగా మండల పరిధిలోని నెమ్మికల్ గ్రామంలో ఆత్మకూర్ క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు వాహన తనిఖీలు చేస్తుండగా,ఎలాంటి ఆధారాలు లేకుండా తరలిస్తున్న 1.61 లక్షల రూపాయల నగదును పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్ఐ సైదులు తెలిపారు. ఎర్ర వెంకన్న,ముత్యాల సైదులు,రాంబాబులు నగదును తీసుకెళుతుండగా పట్టుకున్నామని, సీజ్ చేసి డిస్ట్రిక్ట్ గ్రీవెన్స కమిటికి,ఫ్లయింగ్ స్క్వాడ్ ఇంచార్జ్ ఆర్అండ్ డిఈఈ ద్వారా నగదును అందజేసినట్లు తెలిపారు.




## 24న మండల సర్వసభ్య సమావేశం

మోతె,22మార్చి,ప్రభాతవార్త:

నేడు మండల సర్వ సభ్య సమావేశం ఎంపిపి ముప్పాని ఆశా శ్రీకాంత్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఇంచార్జ్ ఎంపిడివో హరిసింగ్ నాయక్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ నెల 24 ఉదయం 11 గ్నంటలకు స్త్రీ శక్తి భవన్‌లో సర్వసభ్య సమావేశం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ,విద్యుత్,విద్య,పౌరసరఫరాల శాఖ, వైద్య,ఆరోగ్య,తదిర శాఖలపై సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు ఆయన ప్రకటనలో తెలి ఎారు.సమావేశానికి ఆయా శాఖల మండల స్థాయి అధికారులు తమ శాఖల ప్రగతి నివేదికలతో సకాలంలో హాజరు కావాలని అన్నారు.

## వాహన తనిఖీల్లో పట్టుబడిన నగదు

త్రిపురారం,22మార్చి,ప్రభాతవార్త:

పార్లమెంటు ఎన్నికల దృష్ట్యా నిర్వహించే వాహన తనిఖీల్లో భాగంగా శుక్రవారం నిర్వహించిన వాహన తనిఖీలో కొమరయ్య అనే వ్యక్తి వద్ద రూ. 1,36,400 నగదు పట్టుకున్నట్లు ఎస్ఐ కైగూరి వీరశేఖర్ తెలిపారు.మిర్యాలగూడ పట్టణం ఈదులగూడ గ్రామానికి చెందిన వర్రె కొమరయ్య అనే వ్యక్తి నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి ఆధారాలు లేకుండా నగదును తీసుకెళుతుండగా,పట్టుకుని సీజ్ చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



## నాటు సారాయికి బానిసై వ్యక్తి మృతి

పెన్‌పహాడ్,22మార్చి,ప్రభాతవార్త:



మితిమీరిన మద్యానికి బానిసై వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని చిన్న సీతారాంతండా అవాసం పెద్ద సీతారాం తండా గ్రావంలో గురువారం రాత్రి చోటుచేసుకుంది. ఎస్ఐ పెరిక రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన బానోతు శ్రీను (58) గత కొన్ని సంవత్సరాలుగా నాటు సారాయి మద్యానికి బానిసై గురువారం రాత్రి మితిమీరి మద్యం సేవించి భోజనం చేయకుండా పడుకున్నాడు.మృతుడి భార్య సరోజ రాత్రి 2గంటలకు నిద్ర లేచి చూడగా శ్రీనులో కదలిక లేకపోవడంతో తన ఇద్దరు కుమారులను పిలిచి చూడగా, అప్పటికే శ్రీను మృతి చెందినట్లు తెలిపారు.మృతుడి కుమారుడు రమేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.మృతుడికి భార్య,ఇద్దరు కుమారులు,కూతురు ఉన్నారు. గిరిజన తండాల్లో నాటు సారా విపరీతంగా తయారు చేస్తున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు పట్టించుకోకపోవడం ఇలాంటి మరణాలకు కారణమని గ్రామాలలోని ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు.

## అక్రమంగా ఇసుక తరలిస్తే చర్యలు: ఎస్ఐ రామ్మూర్తి

కొండమల్లేపల్లి, మార్చి 22 ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి మండల కేంద్రంలో హైదరాబాద్ రోడ్డులో శుక్రవారం అక్రమంగా ఇసుక రవాణా చేస్తున్న ట్రాక్టర్‌ను పట్టుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రామ్మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ రామూమ్రర్తి మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఇసుకను అక్రమంగా రవాణా చేస్తున్న ట్రాక్టర్ యజమానులను హెచ్చరించారు. ఎవరికైనా ఇసుక అవసరం ఉంటే తహసీల్దార్ అనుమతి తీసుకోవాలని తెలిపారు.

## తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తాళ్లపల్లి సత్యనారాయణ

తుంగతుర్తి, మార్చి 22 ప్రభాతవార్త:



తుంగతుర్తి బార్ అసోసియేషన్ అధ్యక్షుడిగా తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన న్యాయవాది ఆర్యవైశ్య ముద్దుబిడ్డ తాళ్లపల్లి సత్యనారాయణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ మేరకు ఈనెల 20న న్యాయవాదుల సర్వసభ్య సమావేశంలో ఆయనను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్‌గా రమావత్ పూల్‌సింగ్‌నాయక్, జనరల్ సెక్రటరీగా ఎండి ఫర్వీన్, జాయింట్ సెక్రటరీగా మల్లెపాక రవికుమార్, కోశాధికారిగా బి.ప్రతాప్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు తాళ్లపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రస్తుతం కోర్టులో రెగ్యూలర్ జడ్జీ లేక అందరూ ఇబ్బందులు పడుతున్నారని న్యాయవాదుల సహకారంతో ఈ సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి రెగ్యూలర్ జడ్జీని నియమించేందుకు తన వంతు కృషి చేస్తానన్నారు. తన ఎన్నికకు సహకరించిన తోటి న్యాయవాదులకు ధన్యవాదాలు తెలిపారు. కార్యవర్గ సభ్యులుగా గౌరవ సభ్యులు జిల్లా కుమారస్వామి, న్యాయవాదులు వజీర్, నాగరాజు, అనిల్‌కుమార్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు. దీంతో తుంగతుర్తి మండల ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మేధావులు, వివిధ పార్టీల రాజకీయ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## ఘనంగా శాలివాహన చక్రవర్తి జయంతి

పెన్‌పహాడ్,22మార్చి,ప్రభాతవార్త:



మండల కేంద్రంలో శుక్రవారం తెలంగాణ కుమ్మర్ల రాష్ట్ర ఉపాధ్యక్షుడు నీలకంఠ రవీందర్ ముఖ్య అతిథిగా,సూర్యాపేట జిల్లా కన్వీనర్ నీలకంఠ జయరామకృష్ణ ఆధ్వర్యంలో ప్రథమాంధ్ర పాలకుడు శక పురుషుడు శాలివాహన చక్రవర్తి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి స్వీట్స్ పంపిణి చేసి ఘనంగా నిర్వహించారు.అనంతరం రవీందర్ మాట్లాడుతూ శాలివాహన చక్రవర్తి స్ఫూర్తితో కుమ్మర్లు అన్ని రంగాలలో ముందుకు పోవాలిని,ఆర్థికంగా,రాజకీయంగా ఎదగాలని ఆ దిశగా కృషి చేయాలని అన్నారు. ప్రభుత్వాలు కమ్మురులకు రాజకీయ అవకాశాలు కల్పించాలని ,బిసి బి నుండి బీసి ఏ లోకి మార్చాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. కుమ్మరులకు కుల సంఘం కార్పొరేషన్ ఏర్పాటు చేసి 2 నామినేటెడ్ పోస్టులు ఇవ్వాలని,ఆర్థిక రాజకీయ అభివృద్ధికి ప్రభుత్వం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు నీలకంంఠ శ్రీను,నీలకంఠం మహేష్,సలిగంటి మధు, మహిళా నాయకులు నీలకఠం వేదవతి, నీలకంఠం ధరణి,తదితరులు పాల్గొన్నారు.

## నీటి ప్రతిజ్ఞ చేయించిన అధికారులు

నూతనకల్,22మార్చి,ప్రభాతవార్త:



ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో సునీత, తహసీల్దార్ శ్రీనివాస్‌రావులు శుక్రవారం నీటి ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నీటిని ప్రతి ఒక్కరూ సంరక్షించుకోవాలని,పొదుపుగా వినియోగించుకోవాలని,నీటి విలువ,ప్రాముఖ్యతను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఏపివో శ్రీరాములు, ఈసి లక్ష్మయ్య, పంచాయతీ కార్యదర్శులు ,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## చలివేంద్రం ప్రారంభం

నూతనకల్,22మార్చి,ప్రభాతవార్త:

మండల పరిధిలోని లింగంపల్లి ఎక్స్‌రోడ్డువద్ద తేజస్వీన్ త్రీడి బోర్ పాయింట్ డికేటర్ కాశ శంకర్ యాదవ్ తన సొంత ఖర్చులతో శుక్రవారం చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ అన్ని ధానాలలో నీటి దానం మహా గొప్పదనే ఆలోచనతో నాలుగు రోడ్ల కూడలిలో ఎటువంటి నీటి సదుపాయం లేని ఈ ప్రదేశంలో ప్రయాణికులు ఇబ్బంది పడకూడదనే ఉద్దేశంతో చలి వేంద్రాన్ని ఏర్పాటు చేశామని,దీనిని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో తోనుకూరి రమేష్, పర్వతపు హరీష్, మచ్చ మల్లేష్,తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

తుర్కపల్లి ప్రభాతవార్త:
బీజేపీ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని బీజేపీ మండల పార్టీ అధ్యక్షులు బానోత్ శత్రు నాయక్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నూతన కమిటీలను ఏర్పాటు చేసి నియామక పత్రాలను అందజేశారు. మండల ప్రధాన కార్యదర్శులుగా జక్కుల వెంకటేష్ యాదవ్, ఏడుముల ఆంజనేయులు, ఉపాధ్యక్షులుగా బినారపు కనకయ్య, మండల కార్యదర్శిగా ఆకుల శ్రీను, ఎస్టీ మోర్చా అధ్యక్షులుగా వాంకుడోతు రాము నాయక్, ఎస్సీ మోర్చా అధ్యక్షులుగా బర్ల లచ్చయ్య, మైనార్టీ మోర్చా అధ్యక్షులుగా సయ్యద్ హైమద్‌లను నియమించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి మేకల శ్రీనివాస్, పడాల శ్రీనివాస్, సీనియర్ నాయకులు కందుకూరి



చెలమయ్య, బీజేవైఎం జిల్లా కార్యదర్శి మేకల పాండు యాదవ్, గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి వాంకుడోత్ సాయి, బినారపు నర్సింలు, ఆకుల భాను, కందుకూరి వేణు, హీరేకర్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ నీటిని వృధా చేయకూడదు

తుర్కపల్లి ప్రభాతవార్త:
ప్రతి ఒక్కరూ నీటిని వృధా చేయకూడదని షాలోమ్ ఆఫ్ ఓప్ ఫౌండేషన్ సంస్థ వ్యవస్థాపకుడు చింతలచెరువు అశోక్ అన్నారు. శుక్రవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని పడాల ముత్యాల్ మెమోరియల్ పాఠశాలలో శుక్రవారం ప్రపంచ నీటి దినోత్సవం పురస్కరించుకొని షాలోమ్ ఆఫ్ ఓప్ ఫౌండేషన్ వారు నీటి వినియోగం దాని ప్రాముఖ్యత జల వనరుల పరిరక్షణ మీద విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులందరికీ నీటిని ఏ విధంగా కాపాడుకోవాలని తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో 70 శాతం నీరు కలుషితం అయిందని, సంవత్సరానికి 72 శాతం మంది పరిశుభ్రమైన నీటి వినియోగం లేక చనిపోతున్నారని అన్నారు. ప్రతి ఒక్కరు నీటిని వృధా చేయకుండా పర్యావరణాన్ని కాపాడుతూ ఇంటి ముందు ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతలను ఏర్పాటు చేసుకొని మన జల వనరులను మనమే సంరక్షించుకోవాలని అన్నారు. పాఠశాల కరస్పాండెంట్ పడాల




శ్రీనివాస్ మాట్లాడుతూ.. విద్యార్థులందరికీ నీటి వినియోగంపై అవగాహన కార్యక్రమం నిర్వహించినందుకు సంస్థ వ్యవస్థాపకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా నీటి లభ్యత, ఉపయోగ కరపత్రాలను ఉచితంగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జంగిటి శ్రీనివాస్, ప్రధానోపాధ్యాయుడు నరసింహ రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# మోడీ పథకాలు గడప గడపకు వివరించాలి

**-బూర నర్సయ్య గౌడ్ గెలుపులో ప్రతి ఒక్కరూభాగస్వాములు కావాలి**

**-బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్**


రాజాపేట ప్రభాతవార్త:
కేంద్ర ప్రభుత్వ మోడీ పథకాలు గడపగడపకు వివరించాలని, వచ్చే పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి బీజేపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ గెలుపులో ప్రతి బీజేపీ కార్యకర్త, నాయకులు భాగస్వాములు కావాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరు అశోక్ గౌడ్ అన్నారు. శుక్రవారం రాజాపేటలో భారతీయ జనతా పార్టీ రాజాపేట మండల కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం బీజేపీ నూతన మండల అధ్యక్షులు దాచేపల్లి రాజు అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్ మాట్లాడుతూ.. రాబోయే సాధారణ ఎన్నికల్లో బీజేపీ పార్టీ భువనగిరి నియోజకవర్గంలో బూర నర్సయ్య గౌడ్ గెలుపుకు ప్రతిఒక్క కార్యకర్త సైనికునిగా పనిచేయాలని, అలాగే కేంద్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు గురించి గడపగడపకు వెళ్లి వివరించి బీజేపీ కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసే విధంగా ప్రచారం నిర్వహించాలని దిశానిర్దేశం చేశారు. ఈ



కార్యక్రమంలో సీనియర్ నాయకులు కానుగంటి శ్రీనివాసరెడ్డి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి కుమ్మరి లక్ష్మణ్, గిరిజన మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు భూక్యా గణేష్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి గవ్వల సిద్దేశ్వర్, నెమిల మాజీ సర్పంచ్ మమతా రమేష్, దాచేపల్లి శ్రీనివాసు, పాల సొసైటీ చైర్మన్ గాంధ్ల నర్సింగరావు, మండల మహిళా అధ్యక్షురాలు బూర్గు రాణి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి బూర్గు శేఖర్ రెడ్డి, ఎర్రగోకుల వినోద్, రామకృష్ణ, రాజం నగేష్, రాజు శివ గణేష్, పెంట నాగరాజు, కోయ మధు, గుజ్జ రామచంద్రం, నవీన్, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం...


ఆలేరు ప్రభాతవార్త:
చిన్నారులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకుంటే సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఆలేరు ఐసీడీఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ ఉమారాణి అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ 6వ వార్డు బహదూర్ పేటలో అంగన్వాడీ సెంటర్‌లో కేంద్రంలో నిర్వహించిన పోషణ పక్వాడ కార్యక్రమంలో ఆమె పాల్గొని, మాట్లాడుతూ.. చిరుధా



న్యాలు, ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయన్నారు. చిరుధాన్యాలు, మిల్లెట్స్ పోషకాహారం ఆరోగ్యంపై చిన్నారులకు, గర్భిణీలకు అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడీ టీచర్ అన్నపూర్ణ మాట్లాడుతూ.. శుక్రవారం ప్రపంచ జల దినోత్సవం పురస్కరించుకొని, ప్రతి ఒక్కరూ నీరును పొదుపుగా వాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ బాలమణి, ఆయా పుష్ప, తల్లులు గర్భిణీలు పాల్గొన్నారు.

## విరాళ సేకరణ కార్యక్రమం ప్రారంభం

ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:
కూరెళ్ల దేవాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షులు గుండా బాలాజీ ఆధ్వర్యంలో శుక్రవారం విరాళ సేకరణ కార్యక్రమం మొదలు పెట్టడం జరిగింది. గ్రామ నివాసి సాయి వెంకటేశ్వర మోడ్రన్ రైస్ మిల్ వ్యవస్థాపకులు ఇరుకుల శ్రీనివాస్ లావణ్య గుప్త దంప



తులు, కుమారుడు నిఖిల్ సాయి రూ.3,16,000 విరాళం ప్రకటించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మోతె యాదిరెడ్డి, సలహాదారులు బాషబోయిన రాములు, కమిటీ సభ్యులు ఎరుకల స్వామి, భాషబోయిన సత్యనారాయణ, గుండ భద్రయ్య, సుధగని రమేష్, కందుల సంతోష్, కడెం నవీన్ తదితరులు పాల్గొన్నారు.




## బీజేపీ మండల ప్రధాన కార్యదర్శిగా యేల్లంల శ్రీధర్ రెడ్డి

మోటకొండూర్ ప్రభాతవార్త:



మోటకొండూర్ భారతీయ జనతా పార్టీ మండల ప్రధాన కార్యదర్శిగా యెల్లంల శ్రీధర్ రెడ్డిని నియమిస్తూ శుక్రవారం బీజేపీ మండల అధ్యక్షులు తండ కృష్ణ గౌడ్ నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ.. నాపై నమ్మకం ఉంచి నాకు బాధ్యత అప్పగించినందుకు మండల అధ్యక్షులకు అదేవిధంగా నాయకులకు ధన్యవాదాలు తెలుపుతూ అలాగే పార్టీ అప్పగించిన బాధ్యతలను తప్పకుండా పాటిస్తానని, పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, జోరుక ఎల్లేష్, నాయకులు పల్లా జితేందర్ రెడ్డి, గంగారపు నరేష్, దండు ఉపేందర్, తొడిగల సురేందర్ రెడ్డి, పాశం కృష్ణ రెడ్డి, సుల్తాన్, మహేందర్, మల్లం కృష్ణ, ఆలేటి నాగరాజు, భూమండ్ల సతీష్, శనిగారం ప్రదీప్, పూర్మ తిరుమల్ తదితరులు పాల్గొన్నారు.

## యుగ పురుషుడు శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు

భువనగిరి రూరల్ ప్రభాతవార్త:



జిల్లా కేంద్రంలోని బాబు జగ్జీవన్ రామ్ చౌరస్తా, కవయిత్రి మొల్ల మాంబ చౌరస్తాల వద్ద శుక్రవారం పట్టణ శాలివాహన సంఘం అధ్యక్షులు తాడూరు అంజయ్య ఆధ్వర్యంలో శ్రీ శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శాలివాన చక్రవర్తి చిత్రపటానికి పూలామాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గౌరవ అధ్యక్షులు తాడూరు చంద్రయ్య మాట్లాడుతూ.. యుగ పురుషుడు శ్రీ శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకలు కుమ్మరి సంఘం ఆధ్వర్యంలో నిర్వహించడం సంతోషదాయకం అన్నారు. ప్రభుత్వం కవయిత్రి మొల్లమాంబ జయంతి వేడుకలు అధికారికంగా నిర్వహించాలని కుమ్మరి వృత్తిదారులకు 50 ఏళ్లకు పింఛన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. వృత్తిదారులకు రెండెకరాల భూమితో పాటు కరెంటుతో నడిచే పనిముట్లను అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నగారి కృష్ణ, సంఘం కార్యదర్శులు బాల శంకర్, మడికొండ కృష్ణ, కోశాధికారి, రాజ్‌కుమార్, తాడూరి బిక్షపతి, తాడూరు నరసింహ, కుమ్మర సంఘం మాజీ కార్యదర్శి తాడూరు మల్లేష్, నాయకులు బాల మల్లేష్, తాడూరి కృష్ణ, చిన్నగారి నరసింహ, దొమ్మట అంజయ్య, వడిచెర్ల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో గాయపడిన హెచ్ఎంకు పరామర్శ

రాజాపేట ప్రభాతవార్త:
ఇటీవల కారు ప్రమాదంలో గాయ పడిన పుట్టగూడెం ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు శ్రీధర్ రెడ్డిని శుక్రవారం రాజాపేట మండల శాఖ అధ్యక్షులు సంపతి సుబ్బరాజు, రాష్ట్ర అసోసియేషన్ అధ్యక్షులు ముప్పారపు



శ్రీనివాసరెడ్డి, బత్తిని పరమేష్, పాముకుంట పీఈటీ బి.రామ్ మోహన్‌లు పరామర్శించారు.

# లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో నీటి దినోత్సవం



నేరేడుచర్లటౌన్ మార్చి 22 ప్రభాతవార్త

నేరేడుచర్ల లయన్ స్‌క్లబ్ ఆధ్వర్యంలో మండలంలోని చింతకుంట్ల ప్రాథమిక పాఠశాలలో ప్రపంచ నీటి దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె.నాగార్జునరెడ్డి ఆధ్వర్యంలో నీటి వినియోగం, నీటి ఆవశ్యకత తదితర అంశాలపై డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించారు. విజేతలకు లయన్స్‌క్లబ్ అధ్యక్షులు వల్లా ప్రభాకర్‌రెడ్డి బహుమతులను అందజేసి మాట్లాడుతూ నీటి ప్రాముఖ్యత వినియోగం గురించి, వివిధ పట్టణాలలో త్రాగునీటి కొరత విషయాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్య క్రమంలో క్లబ్ కార్యదర్శి జిలకర రామస్వామి, క్లబ్ ఉపాధ్యక్షులు కర్రి సూర్యనారాయణరెడ్డి, సభ్యులు మాతంగి సైదులు, ఉపాధ్యాయులు ఎస్‌కె.షఫీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా గోమాత పూజా కార్యక్రమం



హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 15 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలపరిధిలోని బూరుగడ్డ గ్రామంలో వేంచేసియున్న శ్రీఆదివరాహ లక్ష్మీనర్సింహ వేణుగోపాలస్వామి దివ్యక్షేత్రంలో శు క్రవారం గోమాతకు గోపూజకార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీగోదా వేణుగోపాల భజన మండలివారిచే దేవాలయంలో ఉదయం నుండే భజన కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. గోమాతకు గోపూజ కార్యక్రమానికి సహకరించిన భక్తులు కొత్త ప్రవీణ్‌కుమార్‌గుప్త, యరగాని వెంకటేశ్వర్లుకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కార్య నిర్వాహణ అధికారి ఎంపి.లక్ష్మణరావు, ఆలయ అర్చకులు ముడుంబై హరీష్‌కుమారాచార్యులు, ముడుంబై మనోహరాచార్యులు, యరగాని గోపాల ం, లింగయ్య, యరగాని గురవయ్య, ఎలమంచమ్మ లక్ష్మి, రమణ, భాగ్యలక్ష్మి, నాగమణి, ఆలయ సిబ్బంది జి.గోవిందరెడ్డి, వై.కిరణ్‌గౌడ్, వై. రమేష్, వై.ఉపేందర్, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పాలకవీడు పోలీస్‌స్టేషన్‌ను సందర్శించిన హుజూర్‌నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చరమందరాజు



పాలకవీడు మార్చి 22 ప్రభాతవార్త

పాలకీడు పోలీస్‌స్టేషన్‌ను శు క్రవారం హుజూర్‌నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ చరమందరాజు సందర్శించి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రూ.50వేలకు మించి నగదు తీసుకు వెళితే తప్పనిసరి బిల్లులు దానికి సంబంధించిన ఆధారాలు ఉండాలి. హుజూర్‌నగర్ నియోజకవర్గంలో నేరేడుచర్ల మండలం చిల్లేపల్లి, మఠంపల్లి మండలం మట్టపల్లి బ్రిడ్జి వద్ద చెక్‌పోస్ట్‌లను ఏర్పాటు చేశాం. ఇప్పటి వరకు జరిగిన తనిఖీలలో మట్టపల్లి బ్రిడ్జి వద్ద రూ.27లక్షల విలువైన బట్టలను సీజ్ చేశాం. రూ.2 లక్షలకుపైగా చిల్లేపల్లి చెక్‌పోస్ట్ వద్ద నగదు సీజ్ చేశాం. వ్యాపారస్తుల ఆన్‌లైన్ లావాదేవీలపై నిఘా పెట్టాం. రైతులు ధాన్యం కొనుగోలు చేసి డబ్బులు తీసుకొని వస్తే తప్పనిసరిగా రసీదులు ఉండాలని సూచించారు. లేకుంటే ఆ నగదును సీజ్ చేస్తామని తెలిపారు. కూలీలను అధికంగా ఎక్కి ంచుకొని వెళుతున్న 22 ఆటోలను గుర్తించి సీజ్ చేశాం. పరిమితికి మించి ఆటోలో ఎక్కువ మందిని ఎక్కించుకోవద్దని తెలిపారు. అనుమతులు లేకుండా ఇసుక రవాణా చేస్తే కేసులు నమోదు చేస్తాం. అనుమతులు లేకుండా మట్టి రవాణా చేసే టిప ్పర్లపై కూడా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## ఎక్సైజ్, డిటిఎఫ్ విస్తృత దాడులు

### - 4 కేసులు నమోదు



హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 22 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మఠంపల్లి మండలం కొత్తతండా, పాతతండా, భిల్యానాయక్‌తండా, పాలకీడు మండలంలోని పాలకీడు, శూన్యంపాడు తండా, జాన్‌పాడ్, కల్మిడితండాలలో శుక్రవారం జిల్లా ఎక్సైజ్ అధికారి ఆర్.లక్ష్మానాయక్ ఆధ్వర్యంలో హుజూర్‌నగర్ స్టేషన్ డిటిఎఫ్, సూర్యాపేట, కోదాడ స్టేషన్‌ల బృందాలు సంయుక్తంగా విస్తృత దాడులు నిర్వహించారు. ముగ్గురు వ్యక్తులు అరెస్ట్, 50 లీటర్ల నాటుసారా, 40 కిలోల బెల్లం స్వాధీనం చేసుకున్నారు. 800 లీటర్ల పానకం ధ్వంసం చేసి 4 కేసులు నమోదు చేశారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సిఐలు నాగార్జునరెడ్డి, శంకర్, మల్లయ్య, ఎస్ఐలు జగన్‌మోహన్‌రెడ్డి, గోవర్ధన్, దివ్య, వెన్నెల, రామకృష్ణ యాదయ్య, సిబ్బంది నాగరాజు, ధనుంజయ్, రాణి తదితరులున్నారు.

## అక్రమంగా మట్టి తవ్వకాలు చేస్తే కఠిన చర్యలు

చింతలపాలెం మార్చి 22 ప్రభాతవార్త



అనుమతులు లేకుండా అక్రమంగా మట్టి తవ్వకాలు జరిపితే కఠిన చర్యలు తీసుకుంటామని తహసిల్దార్ సురేందర్‌రెడ్డి శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు పులిచింతల ప్రాజెక్ట్ పరిధిలో వెల్లటూరు, తమ్మవరం రెవిన్యూ ప్రాంతాల పరిధిలో అనుమతులు లేకుండా ఇష్టానుసారంగా భూ తవ్వకాలు జరుపుతున్నారనే సమాచారం తమకు అందినట్లు తెలిపారు.పులిచింతల జగ్గయ్యపేట అసిస్టెంట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ షేక్ బీబీ ఆసియా ఆదేశాల మేరకు పులిచింతల ప్రాజెక్ట్ ముంపు ప్రాంతాల్లో అక్రమ తవ్వకాలు ఎవరు జరిపినా వారిపై చట్టరీత్యా చర్యలు ఉంటాయన్నారు. మట్టి తవ్వకాలు జరపడం వలన కాండూర్ లైన్‌లో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందని, మండలంలోని ఏ ప్రాంతంలోనైనా మట్టి తవ్వకాలు జరుపకూడదని ఆదేశించారు.

## శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్

చింతలపాలెం మార్చి 22 ప్రభాతవార్త



శాంతి భద్రతల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ సైదిరెడ్డి శుక్రవారం తెలిపారు. శుక్రవారం మండలకేంద్రంలో పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా పోలీసులు, కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలు స్వేచ్ఛాయుత వాతావరణంలో ఓటు హక్కు వినియోగించుకోవాలన్నారు. యువత వాట్సాప్‌ల్లో రెచ్చగొట్టే పోస్టులు పెట్టరాదన్నారు. ఎవరైనా చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే వారిపై కఠిన చర్యలు తప్పవన్నారు. అదేవిధంగా దొండపాడు గ్రామం వద్ద తనిఖీలు చేశారు. మండలంలో ఏర్పాటు చేసిన 4 చెక్‌పోస్ట్‌ల వద్ద తనిఖీలు ముమ్మరంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రూ.50వేలకు మించి నగదును ఎవరు తీసుకు పోకూడదని, ఒకవేళ తీసుకు వెళితే ఆ సొమ్ముకు సరైన ఆధారాలు చూపించాలని అన్నారు.




## ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ ప్రీతమ్‌కు సన్మానం

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 22 ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్‌గా నియమితులైన ప్రీతమ్‌ను హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో గాంధీభవన్‌లో శుక్రవారం కలిసి పూలమాలలు, శాలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హుజూర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ అధ్యక్షులుకస్తాల సైదులు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దళితుల అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉమ్మడి నల్లగొండ జిల్లాకు చెందిన దళిత యువకిశోరంప్రీతమ్‌కు ఎస్సీ కార్పోరేషన్ పదవి ఇవ్వడంపట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్య క్రమంలో మాల మహానాడు పట్టణ అధ్యక్షులు దగ్గుపాటి బాబూరావు, నాయకులు ఎస్‌కె.ముస్తాఫా, రెడపంగు రాము, కస్తాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డికి సన్మానం

### - సన్మానించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 22 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ అధ్యక్షులుగా ఎన్నికైన సాముల రాంరెడ్డిని శు క్రవారం హుజూర్‌నగర్ మున్సిపల్ చైర్‌పర్సన్ గెల్లి అర్చన రవి, వైస్ చైర్మన్ కోతిసంపత్‌రెడ్డి, కౌన్సిలర్లు ఘనంగా గజమాల, శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు ఒగురుగంటి నాగేశ్వరరావు, తేజావత్ రాజా నాయక్, కొమ్ము శ్రీను, నాయకులు ఎల్ల విజయ్, సులువ చంద్రశేఖర్, కుంట సైదులు, వేముల నాగరాజు, గ్రంథాలయం మాజీ చైర్మన్ సంపత్, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 25న దాచారంలో తిరుపతమ్మ కళ్యాణ మహోత్సవం

నేరేడుచర్లటౌన్ మార్చి 22 ప్రభాతవార్త



నేరేడుచర్ల మండలం దాచారం గ్రామంలో ఈనెల 25న శ్రీగోపయ్య సమేత శ్రీతిరుపతమ్మ అమ్మవార్ల కళ్యాణ మహోత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించడానికి ఆలయ కమిటి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. వేద పండితులు కొంకపాక రాధాకృష్ణమూర్తిశర్మ, ఆలయ పూజారి హరి సురేష్‌కుమార్‌శర్మల ఆధ్వర్యంలో ఈనెల 25న ఉదయం 5గం.లకు మంగళవాయిద్యం, సుప్రభాతసేవ, 9గం.లకు విఘ్నేశ్వరపూజ, పంచామృతాభిషేకాలు, నూతన వస్త్రాలంకరణ, పుష్పాలంకరణ, 10 గం.లకు శాంతి కళ్యాణం, మధ్యాహ్నం 1గం. నీరాజన మంత్రపుష్పములు, తీర్థప్రసాద వినియోగములు, అనంతరం అన్నప్రసాద వితరణ, సాయంత్రం అమ్మవారి ఊరేగింపు, ఈనెల 26న ఉదయం 7గం.లకు బోనాల సమర్పణ కార్యక్రమాలు నిర్వహించడానికి ఆలయ కమిటి ఏర్పాట్లు చేశారు.

# మున్సిపాలిటీలో ప్రజలందరూ ఇంకుడు గుంతలు తీయాలి

**తిరుమలగిరి, మార్చి 2, (ప్రభాతవార్త):-**
తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరూ ఇంకుడు గుంతలు తీసి నీటి వినియోగం ప్రజలు తెలుసుకోవాలని మున్సిపల్ కమిషన్ రామదుర్గారెడ్డి తెలిపారు. దీంట్లో భాగంగా తిరుమలగిరి పురపాలక సంఘం- తిరుమలగిరి కార్యాలయంలో ప్రపంచ జల దినోత్సవం ప్రతిజ్ఞ సందర్భముగా మున్సిపల్ కార్యాలయంలో ఇంకుడు గుంతను తీయడం జరిగినది. అత్యంత విలువైన వనరులలో నీరు ఒకటి బాధ్యతాయుతమైన నీటి వినియోగాన్ని ప్రతి ఒకరికీ సురక్షితమైన నీటిని అందుబాటులో ప్రోత్సహించడానికి ప్రతి సంవత్సరం మార్చి 22న ప్రపంచ నీటి దినోత్సవం జరుపుకుంటారు అని మున్సిపల్ కమిషనర్ మందడి




రామదుర్గ రెడ్డి తెలిపినారు. ఇట్టి కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ఖదీర్ రాజు ఈ అఖిల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# బీజేపీ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలుగా తోట అలివేలు

**అడ్డగూడూరు (ప్రభాతవార్త):**



అడ్డగూడూరు మండలం చౌళ్ళరామారం గ్రామానికి చెందిన తోట అలివేలు అడ్డగూడూరు మండల బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలుగా ఎన్నికయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆ పార్టీ మండల అధ్యక్షులు నసుబోతు సైదులు యాదవ్ నియామక పత్రం అందజేశారు. నూతన మహిళా మోర్చా అధ్యక్షురాలుగా ఎన్నికైన తోట అలివేలు మాట్లాడుతూ.. తన ఎన్నికకు సహకరించిన బీజేపీ పార్టీ అతిపెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ బలోపేతానికి, మూడోసారి ప్రధానమంత్రిగా నరేంద్ర మోడీ ఉండడం కోసం తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్వీనర్ కాప రవి, కో కన్వీనర్ వెంకటేశ్వరరావు, మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురి చంద్ర, ఉపాధ్యక్షులు బల్నే పెద్ద బిక్షం, మద్ది నరేందర్, గుండా రమేషన, మహిళా నాయకురాలు కురాకుల అరుణ, కిసాన్ మోర్చా అధ్యక్షులు మరాటి కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# గీత కార్మికుని కుటుంబానికి ఆర్థిక సహాయం

**-భువనగిరి మాజీ ఎంపీ నర్సయ్య గౌడ్**
**తిరుమలగిరి, మార్చి 22, (ప్రభాతవార్త):-**



తిరుమలగిరి మండలంలోని గుండెపురి గ్రామంలో ఆదివారం నాడు గీత కార్మికుడు పాలకుర్తి వెంకన్న గౌడ్ గీత కార్మిక వృత్తితో జీవనం కొనసాగిస్తున్నాడు ఆదికవారం తాడిచెట్టు నుండి జారీ కిందపడడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న భువనగిరి మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్, వెంకన్న కుటుంబానికి 15,000 రూపాయలను ఆర్థిక సహాయాన్ని వెంకన్న భార్య పాలకుర్తి పద్మ వెంకన్న కుమార్తె మౌనికకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం అధ్యక్షులు పాలకుర్తి వీరయ్య, పెద్దగౌడ్ పాలకుర్తి వెంకన్న, మామిడి యాదగిరి మోంచూ అశోక్ పులి పంపుల భద్రయ్య మద్దెల సోమయ్య మరయు తదితరులు పాల్గొన్నారు.

# చెక్ పోస్ట్ వద్ద భారీ నగదు పట్టివేత

## -మిర్చి వ్యాపారి నుండి స్వాధీనం
## -వాహనాల తణీకీల్లో లభ్యం

**తిరుమలగిరి, మార్చి 22, (ప్రభాతవార్త):-**



జిల్లా సరిహద్దు పోలీస్ తనిఖీలో చెక్ పోస్ట్ వద్ద శుక్రవారం భారీ నగదు పట్టుకున్నారు. ఓ మిర్చి వ్యాపారి తన పంటను మార్కెట్లో విక్రయించుకొని తిరుగుప్రయాణంలో ఇంటికి వెల్తున్న క్రమంలో అట్టి డబ్బులను ఎఫ్.ఎస్.టి.ఎమ్ సభ్యులకు అప్పగించి సీజ్ చేసిన సంఘటన వివరాలను ఎస్సై సత్యనారాయణ తెలిపారు. తిరుమలగిరి మండలం, వెలిశాల చెక్‌పోస్ట్ వద్ద అట్టి నగదును స్వాదీనం చేసుకున్నారు. మహబూబాబాద్ జిల్లా, తొర్రూర్ మండలం, అరిపిరాల గ్రామానికి చెందిన శ్రీను అనే వ్యక్తి వద్ద నుండి 68,500 రూపాయలు, టిఎస్26టి5059 వాహనం నుండి అట్టి డబ్బులు సీజ్ చేశారు. నవాబ్‌పేట గ్రామం, లింగాల ఘన్‌పూర్ నుంచి తొర్రూర్ మండలం మార్గంలో వెల్తున్న టిఎస్05యుడి6445 వాహనం నుండి 56,420 రూపాయల నగదును స్వాధీనం పర్చుకున్నారు. నల్లగొండ జిల్లా వర్ధిపాముల గ్రామం శాలిగౌరారం మండలానికి చెందిన కృష్ణయ్యతో పాటు పోలీసులు స్వాధీనం చేసుకున్న మొత్తము 1,24,900 రూపాయలు సీజ్ చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు కరపత్రం ఆవిష్కరణ

**మోత్కూరు (ప్రభాతవార్త):**



ఈనెల 24 నుండి ప్రారంభం కానున్న శ్రీ రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవ కార్యక్రమాల కరపత్రాలను శుక్రవారం మున్సిపల్ ఛైర్మన్ గుజ్జం కవితా లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి ఆవిష్కరించారు. ఈనెల 24న ఆదివారం రాత్రి తెల్లవారు జామున తెల్లారితే(సోమవారం) స్వామి వారి కళ్యాణంతో మొదలై ఏప్రిల్ 1 తేదీన దోపోత్సవంతో ముగిసే బ్రహ్మోత్సవ కార్యక్రమాల్లో శ్రీ రామలింగేశ్వర స్వామి భక్తులు, మోత్కూరు పట్టణ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని మున్సిపల్ ఛైర్మన్ కోరారు. ఆలయ అభివృద్ధికి అన్ని రకాలగా సహకరిస్తానని ఛైర్మన్ గుజ్జం కవిత లక్ష్మీ నర్సింహ్మ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, ఆలయ కమిటీ ఛైర్మన్ గుండగోని రామచంద్రు గౌడ్, సభ్యులు బుర్ర యాదయ్య, ఉయ్యాల అంజయ్య, బొల్లేపల్లి సీతయ్య, బీసు యాదగిరి, మొరిగాల రాజయ్య, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, రంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ ఖాతాలను స్తంభింప చేయడం బీజేపీ పిరికిపంద చర్య

**మోత్కూరు (ప్రభాతవార్త):**



బీజేపీ పార్టీ తమ దగ్గర ఉన్నటువంటి ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా ప్రతిపక్ష పార్టీ అయినా కాంగ్రెస్ పార్టీ ఖాతాలను స్తంభింపజేయడం పిరికిపంద చర్యని, ప్రజా స్వామ్యాన్ని కూని చేయడమే అని యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి మందుల సురేష్ అన్నారు. శుక్రవారం పత్రిక సమావేశంలో మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ చేస్తున్న టువంటి న్యాయ యాత్ర ద్వారా వస్తున్న ఆదరణ చూసి ఓర్చుకోలేక నరేంద్ర మోడీ, అమిత్ షా నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ ఖాతాలను స్తంభింపజేయడం వల్ల కాంగ్రెస్ పార్టీ గెలుపును అడ్డుకోలేరని అన్నారు.

# చనిపోయిన గొర్రెలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలి

**తిరుమలగిరి, మార్చి 22, (ప్రభాతవార్త):-**



మండలంలోని వెలిశాల గ్రామంలో ఎల్లంల సమ్మయ్యకు చెందిన 35 గొర్రెలను వీధి కుక్కలు రాత్రి కొరికి చంపినాయని అతనికి ప్రభుత్వం నుండి నష్టపరిహారం ప్రభుత్వం నుండి చెల్లించాలని గొర్రెల, మేకల పెంపకం దారిలో సంఘం జిల్లా అధ్యక్షులు కడెం లింగయ్య కోరారు. శుక్రవారం తిరుమలగిరి మండల తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కుక్కల దాడిలో గొర్రెలు చనిపోవడం వలన ఎల్లంల సమ్మయ్య కుటుంబం వీధిన పడే పరిస్థితి ఏర్పడింది, చనిపోయిన గొర్రెల విలువ సుమారు మూడున్నర లక్షల రూపాయలు వరకు ఉంటుందని తెలిపారు. ప్రభుత్వ ఉన్నత అధికారులు తక్షణమే స్పందించి సమ్మయ్య కుటుంబానికి న్యాయం చేయాలని కోరారు. గ్రామాలలో కుక్కలను తక్షణమే నివారించాలని వీధి కుక్కల వల్ల అనేకమంది గొర్రెల కాపర్లు ఇబ్బంది పడుతున్నారు అని తెలిపారు. ప్రభుత్వ గొర్రెలకు, మేకలకు ఇన్సూరెన్స్ చేయించాలని లేకపోతే వీధిన పడే అవకాశం ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో కదారి లింగయ్య, సమ్మయ్య, ఎల్లంల సతీష్, రాములు మరియు తదితరులు పాల్గొన్నారు.

# బధిరుల విద్యార్థులకు అన్నదానం

**కొండమల్లేపల్లి, మార్చి 22 (ప్రభాతవార్త):**
కొండమల్లేపల్లి మండలంలోని కేశ్యతండా గ్రామంలోని జోగ్యతండా సమీపంలో గల తెలంగాణ సోలాడార్ బధిరుల పాఠశాలలో శుక్రవారం బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రమావత్ దస్రునాయక్ జన్మదినాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బధిరుల విద్యార్థులతో కలిసి కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. అనంతరం విద్యార్థులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నాయిని ప్రవీణ్‌రెడ్డి, మాజీ వార్డు సభ్యులు పెద్దిశెట్టి సత్యనారాయణ, తోటపల్లి శ్రీను, దాచేపల్లి నరేందర్, వరికుప్పల



పాండులు పాల్గొన్నారు.

## చైర్మన్‌కు మాతృవియోగం

నార్కట్‌పల్లి, మార్చి 22 ప్రభాతవార్త



నార్కట్‌పల్లి కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ మధుసుధన్ రెడ్డికి మాతృవియోగం సంభవించింది.అనారోగ్యం కారణంగా ఆమె మృతి చెందడం పట్ల పలువురు ఆమె మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించి మధుసుధన్ రెడ్డిని పరామర్శించి తమ సంతాపాన్ని తెలిపారు.యల్లారెడ్డిగూడెం కోఆపరేటివ్ బ్యాంకు చైర్మన్ రేగట్టె నారాయణ రెడ్డి, మాజి చైర్మన్ బత్తుల అనంత రెడ్డి, బ్యాంకు సెక్రటరి చిక్కుళ్ళ వెంకటయ్య తదితరులు ఆయనను పరామర్శించారు.

## మహిళ కనబడుటలేదు


నార్కట్‌పల్లి, మార్చి 22 ప్రభాతవార్త



మండలంలోని ఔరవాణి గ్రామానికి చెందిన ముప్పిడి పిచ్చమ్మ భర్త ఇస్తారి వయసు 63 సంవత్సరాలు, వత్తిరిత్యా కూలి పని చేసుకునే మహిళ శుక్రవారం ఉదయం 6 గంటల సమయంలో కనబడకుండా పోయిందని ఆమె తమ్ముడు పవదుల యాదయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు స్థానిక ఎస్సై అంతిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.ఆమె ఆచూకీ ఎవరికైనా తెలిస్తే వెంటనే తమకు సమాచారం అందిచాలని కోరారు.

## కరపత్రాల ఆవిష్కరణ

చిట్యాల, మార్చి 22, ప్రభాతవార్త:



చిట్యాల పట్టణంలోని శ్రీ కనకదుర్గ దేవాలయంలో ఈనెల 26వ తేది మంగళవారం రోజున 21వ వార్షిక మహత్సవము వైభవంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ అభివృద్ధి కమిటి చైర్మన్ మారగోని ఆంజనేయులు గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా వార్షికోత్సవ కరపత్రాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు వినయ్ మోహన్ శర్మ, గోవిందు మిశ్రా, ఆలయ అధికారి అంబటి నాగిరెడ్డి, డైరక్టర్లు బుద్ద విమల కృష్ణమూర్తి, గంజి వెంకటేశం, వరకాంతం నరసింహరెడ్డి, రుద్రారపు లింగయ్య, జిట్ట సాయిలు, వనమా నిఖిల్ కుమార్ తదితరులు ఉన్నారు.

## శాలివాహన చక్రవర్తి జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

: ఏరుకొండ రాము



**కొండమల్లేపల్లి, మార్చి 22 ప్రభాతవార్త:** శాలివాహన చక్రవర్తి జయంతి వేడుకను శుక్రవారం ఉదయం 9గంటలకు కొండమల్లేపల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కుమ్మరి శాలివాహన సంఘం కొండమల్లేపల్లి మండల కన్వీనర్ ఏరుకొండ రాము అన్నారు. యుద్ధ ప్రక్రియలో తిరుగులేని విజయాన్ని సాధించిన ప్రథమంధ్ర మహాపాలకుడు నవీన శక సృష్టికారుడు శాలివాహన చక్రవర్తి అని అన్నారు. అటువంటి మహా నాయకుడి జయంతి వేడుకను కుమ్మరి శాలివాహన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించుకోవడం వరంగా భావిస్తున్నామన్నారు. మండల పరిధిలోని కుమ్మరి సంఘం నాయకులు ప్రతి ఒక్కరు హాజరు కావాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. హైదరాబాద్ రోడ్డులోని పశువుల సంత పక్కన ఉన్నటు వంటి శాలివాహన సంఘ భవన స్థలంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించబడునని ఆయన పేర్కొన్నారు.

# సాంప్రదాయానికి సంస్కృతికి చిహ్నం హోళీ

- దేశవ్యాప్తంగా జరుపుకునే పండుగ హోళీ
- ఈనెల 25న హోళీ పండుగ సందర్భంగా

నేరేడుచర్లటౌన్ మార్చి 22 ప్రభాతవార్త





సంస్కృతి, సాంప్రదాయాలకు చిహ్నమైన హోళీ పండుగను చిన్న, పెద్ద తరతమ బేధం లేకుండా జరుపుకునేందుకు ఉత్సాహంగా ఎదురు చూస్తారు. దేశవ్యాప్తంగా దీపావళి తర్వాత అత్యంత వేడుకగా జరుపుకునే పండుగల్లో హోళీ పండుగ ఒకటి. ఈ పండుగను సత్యయుగం నుంచి జరుపుకుంటున్నట్లు హిందు పురాణాలుచెబుతున్నాయి. హోళీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైందని అర్ధం. హోళీని హోళీకాపూర్ణిమ అని కూడా పిలుస్తారు. ప్రతి సంవత్సరం ఫాల్గుణమాసంలో పౌర్ణమి రోజున వచ్చే పండుగను హోళీ కాముని పున్నమి అనికూడా అంటారు. చతుర్ధశి రోజున కాముని దహనం జరిపి మరుసటి రోజు ఫాల్గుణ పౌర్ణమిరోజు హోళీ పండుగను జరుపుకుంటారు. భారతదేశంలోనే కాకుండా నేపాల్, బంగ్లాదేశ్‌ల్లో దేశాల్లో కూడా అత్యంత ఉత్సాహంగా జరుపుకుంటారు. హోళీ పండుగపై భిన్నమైన కథలు ప్రచారంలో ఉనాన్నయి. కృతయగంలో రఘునాధుడనే సూర్యవంశం మహారాజు వద్దకు ప్రజలంతా వచ్చి హోళిక అనే రాక్షసి తమ పిల్లలను బాధిస్తుంద ని మొరపెట్టుకుంటారు. అదే సమయంలో అక్కడే ఉన్న నారదమహర్షి ఏటా ఫాల్గుణ పూర్ణిమరోజు హోళికను పూజిస్తే బాధలు తొలగిపోతాయని చెపుతాడు. ఈ పూజలు పగటివేళ చేస్తే కష్టాలు వస్తాయని, అంతా రాత్రివేళ నిర్వహించాలని కోరగా అప్పటి నుండి హోళీ పూజలు నిర్వహిస్తున్నట్లు పూరి ్వకులు చెపుతారు. రాక్షస హిరణ్య కశిపుడి కుమారుడు ప్రహ్లాదుడు నిత్యం విష్ణుమూర్తిని స్మరిస్తుంటాడు. అలా స్మరించడం హిరణ్య కశిపునికి నచ్చదు. దీంతో ప్రహ్లాదుడిని మట్టుపెట్టాలని నిర్ణయించుకొని అతని రాక్షస సోదరి హోళికను పిలిచి ఆమెకు ఉన్న శక్తితో ప్రహ్లాదుని మంటలో ఆహుతి చేయాలని కోరగా ఆమె ప్రహ్లాదుడిని ఒడిలో కూర్చోబెట్టుకొని మంటల్లోకి దూకుతుంది. దీంతో విష్ణుమాయతో ప్రహ్లాదుడు ప్రాణాలతో బయటపడగా హోళిక రాక్షసి మాత్రం ఆ మంటల్లో చనిపోతుంది. హోళిక దహనమైన రోజునే హోళీ అని పిలుస్తారని ప్రచారం కూడా ఉంది. అందుకే కొన్ని ప్రాంతాలలో రాత్రివేళ హోళిక దహనం చేస్తారు. సతీవియోగంతో విరాగిగా మారిన పరమేశ్వరుడికి హిమవంతుని కుమార్తెగా జన్మించిన పార్వతితో వివాహం జరిపించాలని దేవతలు నిర్ణయించుకొని పార్వతిదేవిపై పరమశివుడి దృష్టి పడేలా చేయమ ని మన్మధుడు సహాయం తీసుకోగా మన్మధుడు శివుడిపై పూలబాణం ప్రయోగించి తపోభంగం కలిగించాడు. తపోభంగంతో తీవ్రమైన ఆగ్రహావేశాలకు గురైన శివుడు మూడవ కన్ను తెరిచి మన్మధుడిని భస్మం చేస్తాడు. ఈ విధంగా కోరికలు దహింపచేసిన రోజు కావడం వల్ల ఆరోజు కామదహనం పేరుతో మన్మధుని బొమ్మ ను గడ్డితో చేసి తగలబెడతారని ప్రచారం కూడా ఉంది. ఈ విధంగా హోళీ పండుగపై వివిధ రకాలుగా పురాణాలలో కథలు ఉనాన్నయని పూర్వీకులు చెపుతారు. హోళీ పండుగ సందర్భంగా యువతీ యువకులు, విద్యార్థినీ విద్యార్థులు, మహిళలు వయసుతో భేదం లేకుండా ఒకరిపై ఒకరు రంగులు చల్లుకుంటారు.

## యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షునిగా ఆవుల హరికృష్ణ నియామకం

హుజూర్‌నగర్‌టౌన్ మార్చి 22 ప్రభాతవార్త



హుజూర్‌నగర్ యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షునిగా ఆవుల హరికృష్ణను నియమిస్తూ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కుక్కడపు మహేష్ గౌడ్ ఆదివారం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా నియామకపత్రం హరికృష్ణకు అందజేశారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు కుక్కడపు మహే ష్ గౌడ్ మాట్లాడుతూ పట్టణంలో యూత్ కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేయాలని కోరారు. అలాగే రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో ఎంపి అభ్యర్థి రఘువీర్‌రెడ్డి గెలుపు కోసం యూత్ కాంగ్రెస్ విస్తృత ప్రచారం నిర్వహించాలని కోరారు.

## శ్రీదుర్గాసన్నిధిన వైభవంగా సామూహిక కుంకుమార్చనలు

మేళ్లచెరువు మార్చి 22 ప్రభాతవార్త

స్థానిక శ్రీదుర్గాదేవి ఆలయంలో శుక్రవారం సందర్భంగా సామూహిక కుంకుమార్చనలు, పంచామృత అభిషేకములు, సహస్రనామ అర్చనలు, పారాయణములు,హారతులు, గుడిసేవలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో కొంకపాక రాధాకృష్ణమూర్తిశర ్మ, యాతవాకిళ్ల భానుకిరణ్‌శర్మ, అధిక సంఖ్యలో భక్తులుపాల్గొన్నారు.

## విద్యుత్ సరఫరాలో అంతరాయం

హుజూర్‌నగర్‌రూరల్ మార్చి 22 ప్రభాతవార్త

హుజూర్‌నగర్ మండలపరిధిలోని గోపాలపురం గ్రామంలో నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ రాంప్రసాద్ శుక్రవారం ఒక ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా ఏఈ రాంప్రసాద్ మాట్లాడుతూ గోపాలపురం గ్రామంలో కరెంట్ లైన్లు అడ్డుగా ఉన ్న చెట్లను తొలగించేందుకు ఉదయం 9గం.ల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## మట్టపల్లి హుండీ ఆదాయం లెక్కింపు

మఠంపల్లి మార్చి 22 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి హుండీ ఆదాయం శుక్రవారం లెక్కించారు. దేవాదాయ ధర్మాదాయశాఖ సహాయ కమీషనర్ ఎన్.నిఖిల్, ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్ పర్యవేక్షణలో హుండీ లెక్కింపు జరిగింది. 13.1.2023 నుండి 22.3.24 వరకు 69రోజులకు గాను ప్రధాన హుండీ ద్వారా రూ.7 లక్షల 83వేల 396లు, అన్నదానం హుండీల ద్వారా రూ.50,060లుమొత్తం రూ.8లక్షల 33వేల 456లు వివిధ హుండీల ద్వారా భక్తులు కానుకల రూపంలో సమర్పించినట్లు వారు తెలిపారు. హుండీ లెక్కి ంపు కార్య క్రమంలో పాలక మండలి సభ్యులు కంబాల రామయ్య, ఏసిరెడ్డి కామేశ్వరమ ్మ, శ్రీసాయి సేవాసంఘం వారు 50 మంది కార్య క్రమంలో పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

మఠంపల్లి మార్చి 22 ప్రభాతవార్త



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచు లక్ష్మి సమేత శ్రీలక్ష్మీ నరసింహస్వామి నిత్యకళ్యాణం ను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భం శుక్రవారం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణ తంతు కార్యక్రమాన్ని వందలాది మంది భక్తుల నడుమ అర్చకులు శాస్రో క్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూ రు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచార్యులు, లక్ష్మి న ర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# రూ.50వేలకు మాత్రమే అనుమతి : కలెక్టర్ ఎస్.వెంకట్రావు



ప్రభాతవార్త, సూర్యాపేట : జిల్లా గ్రీవెన్స్ కమిటీ కార్యాలయాన్ని శుక్రవారం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఎస్.వెంకట్రావు ప్రారంభించారు. లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో సీజ్ చేసిన నగదు విడుదలకై జిల్లా కలెక్టరేట్ గ్రౌండ్ ఫ్లోర్‌లోని జీ.38 రూంలో గ్రీవెన్స్ కమిటీ కార్యాలయాన్ని ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వచ్చిన నేపథ్యంలో రూ.50వేల లోపు నగదును మాత్రమే తీసుకెళ్లేందుకు అనుమతి ఉంటుందని అన్నారు. ఆధారాలు లేకుండా ఎక్కువ మొత్తంలో నగదు తీసుకెళ్ళవద్దని ప్రజలకు సూచించారు. నిబంధనలు అతిక్రమించి ఎక్కువ మొత్తంలో నగదు దొరికితే మొత్తాన్ని సీజ్ చేసి జిల్లా ట్రెజరీలో జమ చేశారని అన్నారు. ఒక వేళ రూ.10లక్షలకు పైగా నగదు పట్టుబడితే విడుదలకై సంబంధిత ఆదాయ పన్ను అధికారులకు తెలియపరిచి నగదు విడుదలకై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. అత్యవసరంగా తీసుకుని వెళ్ళే డబ్బులకు అధికారులకు ఆధారంగా నగదు డ్రా చేసిన అకౌంట్ పుస్తకం, ఏటీఎం స్లీప్, వస్తువులు, ధాన్యం, విక్రయ నగలు అయితే సంబంధిత బిల్లులు భూమి విక్రయించిన డబ్బు అయితే డాక్యుమెంట్లు, వ్యాపార సేవలో నగదు అయితే లావాదేవీల వివరాలు సూచించాల్సి ఉంటుందని అన్నారు. ఆధారాలు లేకుండా సీజ్ అయిన నగదు అప్పీలు, ఆధారాలు పొంది దరఖాస్తు చేసుకోవడానికి కలెక్టరేట్‌లో గ్రీవెన్స్ కమిటీ కార్యాలయం ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కమిటీ ఇంచార్జ్ జిల్లా పరిషత్ సీఈవో అప్పారావును నియమించినట్లు పేర్కొన్నారు. వివరాలకు ఫోన్ నెంబర్ 8374566222ను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీవో మధుసూదన్‌రాజు, జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈవో శిరీష, ఏవో సుదర్శన్‌రెడ్డి, శ్రీనివాసరాజు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల నియమావళి పటిష్టంగా అమలు చేయడం లక్ష్యం

**బార్డర్ చెక్ పోస్ట్‌లను పరిశీలించిన జిల్లా ఎస్పీ, ఎన్టీఆర్ రూరల్ డిసిపి**



ప్రభాతవార్త సూర్యాపేట : సమాచారాన్ని చెరవేసుకొని చెక్ పోస్ట్‌ల వద్ద పటిష్టంగా విధులు నిర్వర్తించాలని చెక్ పోస్ట్ నిర్వహణ సిబ్బందిని ఇరు రాష్ట్రాల సరిహద్దు పోలీసు అధికారులు ఆదేశించారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ సందర్భంగా శుక్రవారం జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపీఎస్, ఎన్టీఆర్ రూరల్ జిల్లా డిసిపి శ్రీనివాసరావుతో కలిసి తెలంగాణ-ఆంధ్ర రాష్ట్రాల సరిహద్దుగా ఉన్న రామాపురం ఎక్స్ రోడ్డు వద్ద, గరికపాడు వద్ద పోలీస్ చెక్ పోస్ట్‌లను పరిశీలించారు. ఈ సందర్భంగా చెక్ పోస్టుల నిర్వహణ, వాహనాల తనిఖీలు, అక్రమ రవాణాపై ఇరు రాష్ట్రాల సరిహద్దులలో సమాచారాన్ని చెరవేసుకోవడం లాంటి అంశాలపై సరిహద్దు జిల్లాల ఎస్పీలు సమీక్షించి పలు సూచనలు చేసారు. ఈ తనిఖీల నందు కోదాడ సబ్ డివిజన్ డిఎస్పి శ్రీధర్ రెడ్డి, నందిగామ ఏసిపి రవికిరణ్, కోదాడ రూరల్ ఇన్‌స్పెక్టర్ రజిత రెడ్డి, జగ్గయ్యపేట ఇన్‌స్పెక్టర్ జానకి రాములు, ఇరు రాష్ట్రాల సరిహద్దు మండలాల ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

# అధిష్టానం నిర్ణయామే భువనగిరి ఎంపీ టికెట్





**బీసీలకు అవకాశం ఇవ్వాలన్నదే నా అభిప్రాయం**

**అధిష్టానం ఆదేశిస్తే లక్ష్మి పోటికి సిద్ధమే**

**తప్పుడు ప్రచారం చేస్తున్న కొన్ని పత్రికలు**

**కేసిఆర్ దుకాణం బంద్..జగదీశ్వర్ రెడ్డి నోరు జాగ్రత్త**

**పార్టీ అభివృద్ధికి కట్టుబడి ఉంది..అధైర్య పడకండి అండగా ఉంటాం**

**విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే కొమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి**

మునుగోడు, మార్చి 22, ప్రభాతవార్త: భువనగిరి ఎంపీ టికెట్ అధిష్టానమే నిర్ణయిస్తుందని ఎంపీ టికెట్ కోసం కోమటిరెడ్డి లక్ష్మి దరఖాస్తు చేయలేదని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మునుగోడులోని క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కొన్ని పత్రికలు కోమటిరెడ్డి బ్రదర్స్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నాయని కోమటిరెడ్డి లక్ష్మి టికెట్ ఆశించలేదని రాజకీయంగా మమ్ములను డౌన్ చేసే విధంగా వార్తలు రాస్తున్నారన్నారు. భువనగిరి ఎంపీ టికెట్ బీసీ వర్గానికి ఇవ్వాలని అధిష్టానానికి నా అభిప్రాయాన్ని వ్యక్తం చేశానన్నారు. మాకు పోరాటం చేయడమే తెలుసు గాని పదవుల కోసం ఆరాటపడడం తెలవదన్నారు. సర్వేల ద్వారా ప్రజలు కోరుకుంటే అధిష్టానం ఆదేశిస్తే కోమటిరెడ్డి లక్ష్మి పోటీ చేయడానికి సిద్ధమేనన్నారు. కోమటిరెడ్డి లక్ష్మి అయితేనే అధిక మెజార్టీతో గెలవగలదని ప్రజలలో చర్చలు జరుగుతుందని నా దృష్టికి వచ్చిందన్నారు. గతంలో భువనగిరి పార్లమెంట్ ఎంపీగా నేను ప్రస్తుతం మా అన్న చేసిన సేవలు కావచ్చు ఆర్థిక సహాయం కావచ్చు అందుకే కోమటిరెడ్డి కుటుంబానికి అవకాశం కల్పించాలని ప్రజలు కోరుకుంటున్నారు. తెలంగాణలో మెజారిటీ స్థానాలు గెలిపించడం కోసం ప్రచారం చేస్తానన్నారు. బలమైన అభ్యర్థులకు అవకాశం కల్పిస్తే 12 నుంచి 14 స్థానాలు గెలుస్తున్నామని ఆశాభావం వ్యక్తం చేశారు. తెలంగాణలో బిజెపి పార్టీకి ఆదరణ లేదని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ విషయంలో హరీష్‌రావు పడకపోతుండు, ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో కవిత జైలుకెళ్ళింది. కేటీఆర్ రాత్రికి రాత్రే విమానం ఎక్కి విదేశాలకు పారిపోతాడని అన్నారు. ఆనాడు ప్రతిపక్షం లేకుండా చేసిన కేసీఆర్ ఈ నాడు తెలంగాణలో దుకాణం బంద్ చేసుకున్నాడు. చావు తప్పి కన్నులు లొట్ట పోయినట్లు అవినీతి సొమ్ము ఖర్చు పెట్టి నాలుగు వేల ఓట్ల మెజార్టీతో గెలిచిన నువ్వు కోమటిరెడ్డి బ్రదర్స్‌పై నోరు జారుతున్నవ్ జాగ్రత్తగా ఉండు లేకపోతే నేను సూర్యాపేట వస్తా అని జగదీశ్వర్ రెడ్డిపై ధ్వజమెత్తారు. అన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కంఠం శ్రీనివాస్ రెడ్డి, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వేన్ రెడ్డి రాజు, ఎంపీపీలు తాడూరి వెంకటరెడ్డి, గుత్త ఉమా ప్రేమ్‌చందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ వంకుడోతు బుజ్జి మరియ తదితరులు పాల్గొన్నారు.

## ఈఎన్‌సీకు చేరిన ఇంచార్జ్ ఏఈ వ్యవహారాలు

**పంచాయతీరాజ్ శాఖలో అలజడి**





భువనగిరి, ప్రభాతవార్త : అసలే డిప్యూటేషన్ ... ఆపై మూడు మండలాల బాధ్యతలు అనే శీర్షికతో శుక్రవారం వార్తలో ప్రచురితమైన ప్రత్యేక కథనానికి ఈఎన్‌సీ కార్యాలయానికి సంబంధించి ఉన్నతాధికారులు ఆరా దీశారు. వాస్తవంగా సూర్యాపేట జిల్లా నాగారం మండలానికి చెందిన పీఆర్ఏఈ జిల్లా పరిధి దాటి అడ్డగూడూరు మండలంలో ఇంచార్జ్ ఏఈగా బాధ్యతలు నిర్వహించడంతో పాటు గత వారం రోజుల కింద ఏకంగా యాదాద్రి జిల్లా పరిధిలోని గుండాల, మోటకొండూర్ మండలాల పంచాయతీరాజ్ శాఖ ఇంజనీరింగ్ ఏఈ బాధ్యతలు తీసుకోవడం పట్ల భువనగిరి జిల్లా పరిధిలోని అధికారుల్లో అలజడి మొదలైంది. వాస్తవంగా ఏ జిల్లాలో అయితే విధులు నిర్వహిస్తున్నారో అదే జిల్లా పరిధిలో ఏ మండలంలో అయినా అధికారి లేకపోతే అదనపు బాధ్యతలు అప్పగించడం ఆనవాయితీ. కాగా ... అడ్డగూడూరు మండలంలో ఇంచార్జ్ ఏఈగా బాధ్యతలు నిర్వహిస్తూ జిల్లా పరిధి దాటి యాదాద్రి జిల్లాలో అదనంగా రెండు మండలాలకు ఇంచార్జ్ ఏఈగా బాధ్యతలు అప్పగించడం వెనుక జరుగుతున్న అలజడి పట్ల ఈఎన్‌సీ కార్యాలయానికి సమాచారం చేరింది. ఈ విషయంపై సమగ్ర విచారణకు ఆదేశించి అసలు విషయాన్ని సేకరించే పనిలో ఈఎన్‌సీ అధికారులు సిద్ధమైనట్లు తెలిసింది.

# ధాన్యం కొనుగోళ్లలో రైతుని ఇబ్బందిపెడితే సహించేది లేదు: ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ, మార్చి 22 ప్రభాతవార్త : ప్రస్తుత యాసంగి సీజన్లో రైతులు తాము పండించిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు మిల్లుల వద్ద ఇబ్బంది పడొద్దని,వారిని ఇబ్బందులకు గురి చేస్తే సహించేది లేదని మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) అన్నారు. శుక్రవారం ధాన్యం విక్రయాలలో తాము ఇబ్బందులు పడుతున్నట్లు రైతులు ఆయన దృష్టికి తీసుకరాగా వెంటనే ఆయన స్వయంగా మిల్లర్ల వద్దకు వెళ్లి ధాన్యం కొనుగోళ్లలో రైతులను ఇబ్బంది పెట్టొదని, సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. మిల్లర్లు రైతుల పట్ల వివక్షత చూపకుండా, కొర్రీలు పెట్టకుండా ధాన్యాన్ని దిగుమతి చేసుకొని గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. జిల్లా మంత్రి, తాను, సంబంధిత అధికారులు పలుమార్లు మిల్లర్లతో మాట్లాడి రైతులను ఇబ్బంది పెట్టవద్దని చెప్పినప్పటికీ వాళ్ల వైఖరిలో ఎలాంటి మార్పు లేదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతమైతే కఠిన చర్యలు తప్పవన్నారు. ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించినప్పటికీ మిల్లర్ల వైఖరిలో ఎలాంటి మార్పు లేకపోవడంతో మిర్యాలగూడ మండలం గూడూరు సమీపంలోని ఒక రైస్‌మిల్లు రైతుల ధాన్యాన్ని దిగువ చేసుకోకపోగా మిల్లును మూసివేసిందన్నారు. సాయంత్రం వరకే కొనుగోలు చేసి ఆ తర్వాత కొనుగోలు నిలిపివేసి మరుసటి రోజు ధాన్యం కొనుగోలు చేపట్టడంలో మిల్లుల వద్ద ధాన్యం లోడ్‌లతో ట్రాక్టర్లు పదుల సంఖ్యలో బారులు తీరి ఉన్నాయని పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇతర ప్రాంతాల నుంచి వచ్చే ధాన్యాన్ని నియంత్రించి సాగర్ ఎడమకాల్వ ఆయకట్టు పరిధిలో పండించిన పంటలు మాత్రమే ముందుగా కొనుగోలు చేయాలని వారు అంటున్నారు.

## సాగర్ డ్యామ్‌ను సందర్శించిన కృష్ణ రివర్ బోర్డు బృందం

నాగార్జునసాగర్, మార్చి 22,ప్రభాతవార్త: నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్‌ను శుక్రవారం కృష్ణా రివర్ బృందం సందర్శించింది ఈ సందర్భంగా వారు డ్యాం అధికారులతో సమావేశమై డ్యామ్‌కు సంబంధించిన అంశాలను అడిగి తెలుసుకున్నారు. వీరు ముందుగా డ్యాంకు సంబంధించిన కుడి ఎడమ ఎర్త్ డ్యాములను, జల విద్యుత్ కేంద్రాలను సందర్శించారు. సందర్శించిన సభ్యుల బృందంలో డాక్టర్ ఆర్ఎన్ఎస్ సంకువ, ఎస్. శివ, శంకరయ్య, వై. రఘునాథరావు, వీరితో పాటు నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ అధికారులు ఉన్నారు.